
www.prajanaava.in
Telugu Daily
# ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పేజీలు : 08 | వెల : 5.00

ప్రజానావ
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న
ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
✆ : 99484 33277 / 7288825681

Published from: **Karimnagar,** Circulated to: **Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad**
హైదరాబాద్ | సంపుటి : 2 | సంచిక : 88 | శుక్రవారం 4 | అక్టోబర్ 2024




# మూసీ బాధితుల కోసం 500 కోట్లు ఇవ్వండి

## 1500 కోట్ల పార్టీ సొమ్ములో తీసి ఇవ్వవచ్చు కదా

- మూసీ అభివృద్ధికి ప్రత్యామ్నాయం చూపితే సిద్ధమే
- పదేళ్ల పాటు అప్పులు.. తిప్పలు తప్ప మరోటి లేదు
- తప్పులు.. అప్పులను సరిదిద్దుతూ పోతున్నాం
- పదేళ్లపాటు కంటోన్మెంట్‌ను ఎందుకు పట్టించుకోలే
- బీఆర్ఎస్ తీరుపై నిప్పులు చెరిగిన సీఎం రేవంత్



హైదరాబాద్ నగరాన్ని కాపాడాలన్న ఉద్దేశంతోనే హైడ్రా, మూసీ ప్రాజెక్టులను తీసుకువచ్చామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. కిరాయి మనుషులతో బీఆర్ఎస్ నేతలు చేసే హడావుడి తెలంగాణ సమాజం గమనిస్తోందని చెప్పారు. పదేళ్లు బీఆర్ఎస్ నేతలు దోచుకున్న సొమ్ము వాళ్ల పార్టీ ఖాతాలో రూ.1500 కోట్లు మూలుగుతున్నాయని విమర్శించారు. అందులోంచి రూ.500 కోట్లు మూసీ ప్రాంత పేదలకు పంచి పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. ప్రత్యామ్నాయం ఏం చేయాలో చెప్పాలని అన్నారు. ప్రభుత్వం వినడానికి సిద్ధంగా ఉందని అన్నారు. హైడ్రాపై అసెంబ్లీలో చర్చ జరిగినప్పుడు ఎందుకు మాట్లాడలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.

## సంక్షేమ పథకాల కోసమే డిజిటల్ కార్డులు

అందరికీ పథకాలు అందుబాటు కోసమే ఈ పథకం
సికింద్రాబాద్ విలేజ్ ప్రాంగణంలో ప్రారంభించిన సీఎం రేవంత్

.. వివరాలు 2లో

# పిచ్చోడి చేతిలో రాయిలా రేవంత్ పాలన

## ఫార్మాసిటీ భూముల్లో రియల్ దందా
## మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపణ



**హైదరాబాద్, అక్టోబర్ 3 :** రేవంత్ రెడ్డి పాలన పిచ్చోడి చేతిలో రాయిలా మారిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ఆరోపిం చారు. హైదరాబాద్ సమీపంలో ఫార్మాసిటీ కోసం 15 వేల ఎకరాలు మాజీ సీఎం కేసీఆర్ సేకరించారని గుర్తుచేశారు. ఫార్మాసిటీకి అన్ని అనుమతులు వచ్చిన చోట ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రశ్నిం చారు.. దీని కోసం రేవంత్ ప్రభుత్వం పచ్చని పొలాలు లాక్కుంటుందని ఆరోపణలు చేశారు. 'రేవంత్ రెడ్డి నువ్వు రియల్ ఎస్టేట్ బ్రోకర్ వా.. లేక ముఖ్యమంత్రివా' అని సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం తెలంగాణ భవన్‌లో హరీష్‌రావు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.

మిగతా 2 లో

# సుప్రీం తీర్పుకు భిన్నంగా రేవంత్ వైఖరి

- డీఎస్సీ ఫలితాల్లో అమలు కాని రిజర్వేషన్
- 9న నిరసనలకు మందకృష్ణ పిలుపు

**హైదరాబాద్, అక్టోబర్ 3 :**



సుప్రీం కోర్టు ఆగస్ట్ 1వ తేదీన ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పునకు సీఎం రేవంత్ రెడ్డి విరుద్ధంగా వ్యవరిస్తున్నారని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ చేసే హక్కు రాష్ట్ర ప్రభుత్వానికి ఉ ందని సుప్రీం కోర్టు చెప్పిందని తెలిపారు. ఆ తీర్పు వెలువడిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి స్పందించారని.. అందరికన్నా ముందు తీర్పును స్వాగతించారని గుర్తుచేశారు.

మిగతా 2 లో




# పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసు

- సింగిల్ బెంచ్ తీర్పు కొట్టివేత కుదరదన్న హైకోర్టు
- 24న వాదనలు వింటామని స్పష్టం చేసిన ధర్మానసం

**హైదరాబాద్, అక్టోబర్ 3 :** తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసు మరో కీలక పరిణామం జరిగింది. గతంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును కొట్టివేయాలన్న అసెంబ్లీ సెక్రటరీ అభ్యర్థనను హైకోర్టు డివిజన్ బెంచ్ తిరస్కరించింది. స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. ఈ విషయంపై ఈనెల 24న వాదనలను వింటామని తెలిపింది. బీఆర్ఎస్ పార్టీ తరఫున విజ యం సాధించి అధికార కాంగ్రెస్‌లోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి సహా పలువురు వేసిన పిటిషన్ హైకోర్టు డివిజన్ బెంచ్ విచారించింది. నెల రోజులు క్రితం సెప్టెంబర్ 9న విచారణ సందర్భంగా అసెంబ్లీ సెక్రటరీకి, స్పీకర్‌కు సూచనలు చేసింది. నెల రోజుల్లో నిర్ణయం తీసుకొని షెడ్యూల్‌ను బెంచ్ ముందు ఉంచాలని ఆదేశించింది. లేకుంటే సుమోటోగా తామే ఓ నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ అసెంబ్లీ సెక్రటరీ హైకోర్టు

మిగతా 2 లో

# బేషరతుగా క్షమాపణలు చెబుతున్న..



- వివాదం ముదరడంతో వెనక్కి తగ్గిన కొండా సురేఖ
- వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నట్లు వెల్లడి

మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు వివాదాస్పదమవుతున్న వేళ.. ఆమె ఓ మెట్టు దిగొచ్చారు. అక్కినేని, సమంత కుటుంబానికి బాధించడం తన ఉద్దేశం కాదని ఆమె అన్నారు. ఈ మేరకు సమంత ఎక్స్ పోస్ట్‌కు మంత్రి సమాధానం ఇచ్చారు. సినీ రంగంలో సమంత ఎదిగిన తీరు తనకు ఆదర్శమన్నారు.

**వరంగల్, అక్టోబర్ 3 :**

'మహిళా నాయకుల పట్ల ఓ నాయకుడి చిన్నచూపు ధోరణి ప్రశ్నించాలన్నదే నా ఉద్దేశం. మీ మనోభావాలు దెబ్బ తీయాలని కాదు. స్వశక్తితో మీరు ఎదిగిన తీరు నాకు ఆదర్శం. మీరు కానీ, మీ అభిమానులు కానీ మనస్తాపానికి గురైతే నా వ్యాఖ్యల ను ఉప సంహరించుకుంటున్నా. క్షమించండి' అంటూ సమంతకు ఎక్స్‌లో రీపోస్ట్ చేశారు.

మిగతా 2 లో

# దలాల్ స్ట్రీట్‌లో యుద్ధ భయాలు



- మార్కెట్‌ను కుదిపేసిన ఘర్షణ వాతావరణం
- ఆవిరైన దాదాపు రూ.11 లక్షల కోట్లు

## ట్రిపుల్ ఆర్ నిర్వాసితులకు భూమి ఇవ్వాలి

- తగిన నష్టపరిహారం ఇవ్వకుంటే ఆందోళన తప్పదు
- ప్రభుత్వాన్ని హెచ్చరించిన ఎంపీ ఈటెల రాజేందర్



4 లో..

**హైదరాబాద్ :** ఓఆర్ఆర్ నుంచి రీజనల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్ ఆర్) వరకు ప్రధానమైన నాలుగు రహ దారులు విస్తరణ విషయంలో భూ ములు కోల్పోయిన భూ నిర్వాసితు లకు వెం టనే నష్టపరిహారం లేదా భూమి కేటాయించాలని మల్కాజ్ గిరి బిజెపి ఎంపీ ఈటల రాజేం దర్ డిమాండ్ చేశారు. లేనిపక్షం లో భూ నిర్వాసితుల తో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వస్తామని హెచ్చరించారు.

# పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసు

## సింగిల్ బెంచ్ తీర్పు కొట్టివేత కుదరదన్న హైకోర్టు

(మొదటిపేజీ తరువాయి)
డివిజన్ బెంచ్‌కు వెళ్లారు. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులపై స్టే ఇవ్వాలని కోరారు. ఇప్పటికిప్పుడు మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడం కుదరదని చెప్పేసింది. తదుపరి వాదనలు 24న వింటామని పేర్కొంది. హైకోర్టులో ఏప్రిల్‌లో పిటిషన్ వేసే నాటికి బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు పార్టీ మారారు. వాళ్లపై అనర్హత వేటు వేయాలని స్పీకర్‌కు ఆదేశాలు ఇవ్వాలంటూ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్లు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద, బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై ఆగస్టు 7న వాదనలు పూర్తి అయ్యాయి. తర్వాత తీర్పును హైకోర్టు సింగిల్ బెంచ్ రిజ్వర్ చేసింది. సెప్టెంబర్ 9న సోమవారం తీర్పు వెలువరించింది. ఏప్రిల్ తర్వాత మరికొందరు ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలా వెళ్లి వచ్చిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని పీఏసీ ఛైర్మన్‌గా కూడా చేయడం ఈ మధ్య కాలంలో పెను వివాదానికి కారణమైంది. ఆ టైంలో కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ మధ్య తీవ్ర వార్ నడిచింది. తాను ఇంకా బీఆర్ఎస్‌లోనే ఉన్నానంటూ అరికెపూడి వాదిస్తుంటే...లేదు పార్టీ మారుతున్నట్టు కండువా కూడా మార్చుకున్నారని ఆరోపిస్తూ వస్తోంది బీఆర్ఎస్. ఈ వివాదాలు నడుస్తుండగానే అసెంబ్లీ సెక్రటీ అభ్యర్థను హైకోర్టు డివిజన్ బెంచ్ తిరస్కరించడంతో తర్వాత ఏం జరగనుందనే ఆసక్తి మొదలైంది.




# బేషరతుగా క్షమాపణలు చెబుతున్న..

(మొదటిపేజీ తరువాయి)
భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తనపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడంతో భావోద్వేగానికి గురైనట్లు మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఆయనపై విమర్శలు చేసే క్రమంలో అనుకోకుండా ఓ కుటుంబాన్ని ప్రస్తావించినట్లు చెప్పారు. హనుమకొండలో ఆమె మీడియాతో మాట్లాడారు. తనకు ఎవరిమీద వ్యక్తిగత ద్వేషం లేదన్నారు. ఆ కుటుంబ సభ్యులు పెట్టిన పోస్టు చూసి చాలా బాధపడినట్లు తెలిపారు. ఏ విషయంలో నేను బాధపడ్డానో.. ఆ విషయంలో మరొకరిని నొప్పించా నని తెలిసి వ్యాఖ్యలను బేషరతుగా ఉపసంహరించుకున్నాను. నేను పడిన బాధ వేరేవాళ్లు పడకూడదని ఈ నిర్ణయం తీసుకున్నాను. అప్పుడే దీనిపై స్పందిస్తూ ఎక్స్‌లో పోస్టు చేశాను. కేటీఆర్ విషయంలో మాత్రం తగ్గేది లేదు.. ఆయన క్షమాపణ చెప్పాల్సిందే. ఆయనే చేసిందంతా చేసి నన్ను క్షమాపణ చెప్పమనడం.. దొంగే.. దొంగా దొంగా అన్నట్లుగా ఉంది. కేటీఆర్ లీగల్ నోటీసుపై న్యాయపరంగా ముందుకెళ్తాం అని కొండా సురేఖ తెలిపారు. మాజీ మంత్రి కేటీఆర్‌ని ఉద్దేశిస్తూ అక్కినేని ఫ్యామిలీతో ముడిపెడితూ.. కొండా సురేఖ సమంత విడాకుల గురించి మాట్లాడిన విషయం తెలిసిందే. కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను కింగ్ నాగార్జున తీవ్రంగా ఖండిస్తూ.. అబద్దాలుగా కొట్టిపారేశారు. తాజాగా సమంత కూడా ఇన్‌స్టా వేదికగా మంత్రికి సమాధానమిచ్చింది. దీనికితోడు సినీ పరిశ్రమకు చెందిన వారంతా నిలదీయడంతో కొండా సురేఖ నాలుక కరచుకున్నారు. బేషరతుగా క్షమాపణలు వేడుకున్నారు.

## చిత్రసీమలో చిచ్చు రేపిన కొండా సురేఖ వ్యాఖ్యలు

### కొండా సురేఖతో క్షమాపణలు చెప్పించిన పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్

**హైదరాబాద్, అక్టోబర్ 3 :** తెలుగు పరిశ్రమలో పెను దుమారం రేపిన మంత్రి కొండా సురేఖ కామెంట్స్ చిచ్చు ఇంకా చల్లారలేదు. దీనిపై అమె ఒకడుగు వెక్కి తగ్గి వ్యాఖ్యలు ఉపసంహరించుకున్నా సినిమా ఇండస్ట్రీ నుంచి ఎదురుదాడి కొనసాగుతూనే ఉంది. ఫిల్మ్ ఛాంబర్ కూడా ప్రత్యేకంగా సమావేశమై దీనిపై చర్చించాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. అయితే ఈ వివాదానికి ముగింపు పలకాలని కాంగ్రెస్ ప్రయత్నాలు ప్రారంభించింది. కొండా సురేఖ తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకున్నందున ఈ వివాదానికి ఫుల్‌స్టాప్ పెట్టాలని సినీ ప్రముఖులను తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఇరు వైపుల కూడా మహిళలే ఉన్నందున అర్థం చేసుకొని శాంతించాలని కోరారు. తప్పును గ్రహించి కొండా సురేఖ వెనక్కి తగ్గారన్నారు. అందుకే వివాదాన్ని ముగిస్తే సమంజసంగా ఉంటుందన్నారు. అదే టైంలో కొండా సురేఖపై కేటీఆర్ చేసిన కామెంట్స్, ట్వీట్‌లను కూడా పరిశీలించాలని సూచించారు. కాంగ్రెస్ నేతలు, మంత్రులు, కాంగ్రెస్ కార్యకర్తలకి కూడా మహేష్ కుమార్ గౌడ్ పలు సూచనలు చేశారు. వివాదాల జోలికి పోవద్దని సూచించారు. ఏదైనా విషయంపై మాట్లాడే టైంలో జాగ్రత్తగా ఉండాలని హితవుపలికారు. పదాలు వాడే క్రమంలో కంట్రోల్డ్‌గా ఉండాలన్నారు. కేటీఆర్‌పై తీవ్రంగా విమర్శలు చేసే క్రమంలో అక్కినేని ఫ్యామిలీ, సమంతపై కొండ సురేఖ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అయితే ఇవి పెను దుమారానికి కారణమయ్యాయి. ఆమె మీద ఫైర్ అవుతూ తెలుగు ఇండస్ట్రీలోని పెద్దలంతా గళం విప్పారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తులు ఇలాంటి కామెంట్స్ చేయడం ఏంటని ప్రశ్నించారు. అటు అక్కినేని ఫ్యామిలీ కూడా తమను రాజకీయాల్లోకి లాగొద్దని అభ్యర్థించారు. సమంత కూడా ఘాటుగా స్పందించారు. వివాదం ముదురుతుందని గ్రహించిన తెలంగాణ కాంగ్రెస్ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించారు. బుధవారం రాత్రి కొండా సురేఖతో మాట్లాడి వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టే చర్యలు చేపట్టాలని సూచించారు. దీంతో వెంటే సమంతను ట్యాగ్ చేస్తూ కొండా సురేఖ ట్వీట్ చేశారు. తను తప్పుగా మాట్లాడినట్టు అనిపిస్తే తన కామెంట్స్‌ను వెనక్కి తీసుకుంటానంటూ చెప్పుకొచ్చారు.

## కొండా సురేఖపై నాంపల్లి కోర్టులో కేసు దాఖలు చేసిన నాగార్జున

**హైదరాబాద్, అక్టోబర్ 3 :** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై హీరో నాగార్జున నాంపల్లి కోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు నాంపల్లి కోర్టులో నాగార్జున పరువు నష్టం దావా వేశారు. తమ కుటుంబ గౌరవాన్ని, ప్రతిష్టను దెబ్బతీసేలా కొండా సురేఖ వ్యాఖ్యలు చేశారంటూ నాగార్జున న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. కొండా సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో నాగార్జున కోరారు. శుక్రవారం నాగార్జున పిటిషన్‌పై కోర్టు విచారణ జరిపే అవకాశం ఉంది. 'మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు అసంబద్ధం. అబద్ధం' అని సినీ నటుడు అక్కినేని నాగార్జున ఇప్పటికే ఎక్స్ వేదికగా స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. 'రాజకీయాలకు దూరంగా ఉండే సినీప్రముఖుల జీవితాలను, మీ ప్రత్యర్థులను విమర్శించేందుకు వాడుకోకండి.. సాటి మనుషుల వ్యక్తిగత జీవితాలను గౌరవించండి' అని సూచించారు. సురేఖ వ్యాఖ్యలను బుధవారం ఎక్స్ వేదికగా ఆయన ఖండించారు. బాధ్యత కలిగిన పదవిలో ఉన్న మహిళగా మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు తమ కుటుంబం పట్ల, చేసిన ఆరోపణలు పూర్తిగా అసంబద్ధమని, అబద్ధమని తేల్చిచెప్పారు. తక్షణమే ఆమె తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమ కుటుంబంపై మంత్రి కొండా సురేఖ చేసిన అసంబద్ధ వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి సినీనటుడు అక్కినేని నాగార్జున సతీమణి, నటి అకినేని అమల ఫిర్యాదుచేశారు. తన కుటుంబంపై సురేఖ అసత్య ఆరోపణలు చేశారని మండిపడ్డారు. రాజకీయ వివాదాల్లోకి తమను లాగవద్దని, తన భర్త గురించి నిరాధార ఆరోపణలు చేయడం సిగ్గుచేటని ఘాటుగా స్పందించారు.

# మూసీ బాధితుల కోసం 500 కోట్లు ఇవ్వండి

- 1500 కోట్ల పార్టీ సొమ్ములో తీసి ఇవ్వవచ్చు కదా
- మూసీ అభివృద్ధికి ప్రత్యామ్నాయం చూపితే సిద్ధమే
- పదేళ్ల పాటు అప్పులు .. తిప్పలు తప్ప మరోటి లేదు
- తప్పులు.. అప్పులను సరిదిద్దుతూ పోతున్నాం
- పదేళ్లపాటు కంటోన్మెంట్‌ను ఎందుకు పట్టించుకోలే
- బీఆర్ఎస్ తీరుపై నిప్పులు చెరిగిన సీఎం రేవంత్



**హైదరాబాద్, అక్టోబర్ 3 :** కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో చేసింది తప్పులు.. అప్పులే.. వీటితో తెలంగాణ నిండా మునిగిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఆ తప్పులు... అప్పులను సరిదిద్దుతూ ముందుకు వెళ్తున్నామని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నవారు కంటోన్మెంట్ సమస్యలను ఎందుకు పరిష్కరించలేదని ప్రశ్నించారు. తాము అధికారంలోకి వచ్చాక కేంద్రానికి భూ బదలాయింపు ద్వారా కంటోన్మెంట్ ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కల్వకుంట్ల కుటుంబం అధికారంతో పాటు విచక్షణ కోల్పోయిందని ఎద్దేవా చేశారు.. పదేళ్లు నిరుద్యోగుల ఉసురు పోసుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. అందుకే ప్రజలు కేసీఆర్ ఉద్యోగం ఊడగొట్టారని ఎద్దేవా చేశారు. తాము అధికారంలోకి వచ్చాక ఉద్యోగ నియామకాలు చేపట్టామని స్పష్టం చేశారు. మూసీ మురుగులో బతుకుతున్న పేదలకు ఇళ్లు, రూ.25వేలు ఇచ్చి వారి ఆత్మగౌరవాన్ని పెంచుతున్నాం. బీఆర్ఎస్ నేతల ఫాంహౌస్‌లను కాపాడుకోవడానికే పేదల ముసుగు అడ్డం పెట్టుకుంటున్నారు. మాజీ మంత్రి కేటీఆర్ అక్రమంగా నిర్మించిన ఫాంహౌస్‌లు కూల్చాలా వద్దా? మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ముగ్గురు కొడుకులకు ఫామ్ హౌస్‌లు ఉన్నాయి. వాటిని కూలగొట్టాలా వద్దా..? ఫాంహౌస్‌లు కూలుతాయనే పేదలను అడ్డుపెట్టుకుంటున్నారు. నల్లచెరువులో, మూసీనది ఒడ్డున ప్లాట్లు చేసి అమ్మింది బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాదా..? 20ఏళ్లు ప్రజల్లో తిరిగిన వాన్ని నాకు పేద ప్రజల కష్టాలు తెలియదా? మూసీని అడ్డుపెట్టుకుని ఎంతకాలం తప్పించుకుంటారు..? జవహర్ నగర్‌లో 1000 ఎకరాలు ఉంది... రండి పేదలకు పంచి ఇందిరమ్మ ఇళ్లు కట్టిద్దాం. ఇక్కడి ఎంపీ ఈటల రాజేందర్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దగ్గర నుంచి ఏం తీసుకువస్తారో చెప్పాలి. సబర్మతి రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేయొచ్చు కానీ.. మూసీని అభివృద్ధి చేయొద్దా ఈటలా? కేటీఆర్, హరీష్‌రావులు మాట్లాడిన జిరాక్స్ కాపీ తీసుకుని ఈటల మాట్లాడుతున్నారు. పార్టీ మారినా ఈటలకు పాత వాసనలు పోలేదు. మూసీ పరివాహక ప్రాంతాల పేదలకు ఇళ్లు తీసుకురావడానికి మోదీ దగ్గరకు వెళ్దాం రండి... నాకు రావడానికి ఎలాంటి భేషజాలు లేవు.. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు రావాలి. నగరంలో చెరువులు, ఆక్రమణల లెక్క తీద్దాం రండి... వందలాది గొలుసుకట్టు చెరువులు ఆక్రమణకు గురయ్యాయి. దీంతో వరదలు వచ్చి లక్షలాది కుటుంబాలు ఆగమవుతున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే చెరువులు, నాళాలు మూసుకు పోయాయి.. ఇలాగే చూస్తే.. ఇంకొన్నాళ్లకు మూసీ కూడా మూసుకుపోతుంది.. రాజకీయాల్లో నాకు లోతు తెలియక కాదు.. భాగ్యనగరానికి మంచిభవిష్యత్‌ను అందించేందుకే మా చర్యలు.. పేదల దుఃఖం నాకు తెలుసు.. పేదవాడి కన్నీళ్లు చూడాలని మేం కోరుకోవడం లేదు. ప్రతీ పేదవాడికి ప్రత్యామ్నాయం చూపించడమే మా ప్రభుత్వ ఉద్దేశం.. చెరువులు, నాళాలు, మూసీ ఆక్రమణలు తొలగించాల్సిందే... పేదలకు ఎలా న్యాయం చేద్దామో మీరు చెప్పండి... మీ పదేళ్ల పాలన దోపిడీకే పనికి వస్తుందా...? పదేళ్లు పాలించామని, అనుభవం ఉందని చెబుతున్న వారు పేదలకు ఏం చేద్దామో చెప్పాలి. మొత్తం మంత్రివర్గాన్ని తీసుకువస్తా.. మోదీ వద్దకు తీసుకెళ్లి ఈటల రాజేందర్ రూ.25వేల కోట్లు నిధులు ఇప్పించగలరా... ఇళ్లు లేని పేదలకు ఇళ్లు ఇవ్వడం నేరమా? విషాన్ని దిగమింగుతున్న నల్లగొండ ప్రజలను కాపాడాలని అనుకోవడం తప్పా. మీకు ఓటు వేయనందుకు నల్లగొండ ప్రజలను చంపేయాలని చూస్తారా? మీలాంటి వారి కోసం బుల్డోజర్లు అవసరం లేదు. రాజకీయాల కోసం మూసీ ప్రాజెక్టు చేపట్టలేదు.. హైదరాబాద్ భవిష్యత్ కోసమే మేం ఈ ప్రాజెక్టు చేపడుతున్నాం. సంచులు తీసుకున్నవారికే సంచుల గురించి తెలుస్తుంది.. ఇళ్లు తొలగిస్తే ఎవరైనా సంచులు ఇస్తారా? తిట్లు తప్ప. దోపిడీ సొమ్ముతో కేటీఆర్ అడ్డగోలు పనులు చేస్తే ప్రజలు క్షమించరని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు.

# సంక్షేమ పథకాల కోసమే డిజిటల్ కార్డులు

- అందరికీ పథకాలు అందుబాటు కోసమే ఈ పథకం
- సిక్ విలేజ్ ప్రాంగణంలో ప్రారంభించిన సిఎం రేవంత్

**హైదరాబాద్, అక్టోబర్ 3 :** సంక్షేమ పథకాల అమలు కోసం డిజిటల్ కార్డులు అవసరమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ సిక్ విలేజ్ ప్రాంగణంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న డిజిటల్ కార్డులను గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... సంక్షేమ పథకాలు అందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో కుటుంబ డిజిటల్ కార్డులు ప్రవేశపెట్టినట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో రేషన్‌కార్డు కోసం పదేళ్లు ప్రజలు ఆఫీసుల చుట్టూ తిరిగారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ అధికారంలో ఉంటే రేషన్‌కార్డు రాదని కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని తెలిపారు. కొత్త రేషన్‌కార్డులు లేకపోవడంతో ప్రభుత్వ పథకాలు అందడం లేదని అన్నారు. ప్రతి పేదవాడికి ఈ కార్డు ఇవ్వాలన్న లక్ష్యంతో ఉన్నామని తెలిపారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు కుటుంబానికి రక్షణ కవచమని అన్నారు. కార్డులో కుటుంబానికి సంబంధించిన వివరాలు ఉంటాయని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరికీ గుర్తింపు నెంబర్ ఇచ్చి పథకాలు అమలు చేస్తామని తెలిపారు. ఆస్పత్రి రిపోర్టులు కూడా కార్డులోనే డిజిటల్‌గా ఉంటాయని చెప్పారు. పేదలకు సులభతరమైన సంక్షేమం అమలు చేయడమేతమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. 239 చోట్ల డిజిటల్ కార్డుల పథకం పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు.

# ఫ్యామిలీ డిజిటల్ కార్డుతో ఎన్నో లాభాలు

### సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం



**కరీంనగర్, అక్టోబర్ 3 :** ఫ్యామిలీ డిజిటల్ కార్డు వల్ల ఎన్నో లాభాలు ఉంటాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కరీంనగర్ రూరల్ మండలం తాహెర్ కొండాపూర్‌లో ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఇది కార్డులో లేని వివరాలు తెలుసుకొని నమోదు చేయించే కార్యక్రమని చెప్పారు. కొత్తగా పెళ్లి అయిన వారి, మృతి చెందిన వారి వివరాలు అప్డేట్ చేయను న్నట్లు పేర్కొన్నారు. 'వన్ స్టేట్ వన్ కార్డు'లో భాగంగా ఈ కార్యక్రమం లాంచ్ చేస్తున్నట్లు చెప్పారు. ఇంటి మహిళను గృహ యజమానిగా గుర్తించనున్నాం. ఇదే కార్డు ఆరోగ్యానికి, రైతుబంధు, బీమా తదితరాలకు ఉపయోగపడుతుంది. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో డిజిటల్ కార్డు సర్వే ప్రారంభిస్తున్నాం. కుటుంబానికి ఒక గుర్తింపు ఉండేలా కార్డు తయారు చేస్తాం. సాంకేతిక కారణాలతో రుణమాఫీ కాని రైతుల సమస్యను త్వరలో పరిష్కరిస్తాం. గత ప్రభుత్వంలో మాదిరి రూ.లక్షను నాలుగు సార్లు ఇవ్వడం లేదు. ఒకేసారి మాఫీ ఇచ్చాం. రేషన్ కార్డు లేక రుణమాఫీ ఆగిన వాళ్లకు అతి త్వరలో తప్పకుండా వస్తుంది. ఈ డిజిటల్ కార్డు వల్ల ఎన్నో లాభాలు ఉంటాయి. మీ కుటుంబ ఆరోగ్యానికి సంబంధించిన వివరాలు ఇందులో పొందుపరుస్తారు. ఈ కార్యక్రమంలో లోటుపాట్లు ఏమైనా ఉంటే అధికారులకు ధైర్యంగా చెప్పవచ్చు. మిగతా ప్రాంతాల్లో సమస్య లేకుండా చూసుకునే అవకాశం ఉంటుంది' అని పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## పిచ్చోడి చేతిలో రాయిలా రేవంత్ పాలన

(మొదటిపేజీ తరువాయి)
ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం , ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై హరీష్‌రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. మూడు, నాలుగు వేల ఎకరాల్లో ఫార్మాసిటీ ఏర్పాటు చేసి.. మిగిలిన 10 వేల ఎకరాలను ప్లాట్లు చేసి అమ్మే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. బంగారం లాంటి పంట పండే భూముల్లో ఫార్మాసిటీ ఎందుకని నిలదీశారు. మూసీ సుందరీకణ పేరుతో పేదల ఇళ్లు కూలగొడుతున్నా రని ధ్వజమెత్తారు. మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ' గరీబీ హఠావో అంటే రేవంత్ కిసాన్ హఠావో' అంటున్నా రని విమర్శలు చేశారు.. ఇదేనా ఇందిరమ్మ రాజ్యమని అడిగారు. వరంగల్ డిక్లరేషన్‌లో అసైన్డ్ భూములను పట్టా భూములు చేస్తానని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ముందు సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని గుర్తుచేశారు. రాహుల్ గాంధీ ఇప్పటికైనా స్పందించు.. రేవంత్‌కు మొట్టికాయలు వేసి హామీలు అమలు చేయించాలని కోరారు. బతుకమ్మ పండుగ వచ్చినా రైతుబంధు రాలేదని ఎద్దేవా చేశారు.రుణమాఫీ పేరుతో దేవుళ్లనూ రేవంత్ మోసం చేశారని అయ్యారు. న్యాల్‌కల్ మండలం లో తలపెట్టిన ఫార్మాసిటీ భూసేకరణను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల భూములను లాక్కుంటే చూస్తూ ఊరుకోమని.. అవసరమైతే గ్రీన్ ట్రిబ్యునల్‌కు వెళ్తామని హెచ్చరించారు. రైతుల పోరాటా నికి అండగా ఉంటామని హామీఇచ్చారు. రైతుల జోలికి వస్తే రేవంత్ రెడ్డికి బుద్ధి చెబుతామని వార్నింగ్ ఇచ్చారు. హైదరాబాద్ శివారులో ఫార్మాసిటీ ఏర్పాటు చేయకుంటే ఆ భూములను రైతులకు తిరిగి ఇవ్వాలని కోరారు. మూసీని మంచిగా చేస్తానని ఫార్మాసిటీ పేరుతో మంజీరా నదిని కలుషితం చేస్తావా అని ప్రశ్నించారు. భూసేకర ణను అడ్డుకుంటామని.... తానే వచ్చి బుల్డోజర?లకు ఎదురు నిలబడతానని అన్నారు. రేవంత్‌ది నకిలీ ఇందిరమ్మ పాలన అని విమర్శించారు. సీఎం కుర్చీ కోసం రేవంత్ రెడ్డి అన్ని పార్టీలు మారారని విమర్శించారు. పోరంబోకు, రాళ్లురప్పల భూముల్లో ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయాలని.. వ్యవసాయ భూముల్లో ఏర్పాటు చేయొద్దని సీఎం రేవంత్‌రెడ్డిని హరీష్‌రావు కోరారు.

# రోడ్లు మరియు డ్రైనేజు పనులకు శంకుస్థాపన

### భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 03

భద్రాచలం మండలంలో వివిధ కాలనీలో రోడ్లు మరియు డ్రైనేజ్ పనులకు శంకుస్థాపనలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు శాంతినగర్ కాలనీ, సుభాష్ నగర్ కాలనీ, అశోక్ నగర్ కొత్త కాలనీ, ఎ ఎస్ ఆర్ కాలనీ, ఆదర్శనగర్ కాలనీ, అభయ ఆంజనేయ స్వామి పార్క్ ఎదురుగా డ్రైనేజీ మరియు కాలనీలో రహదారి లేక ఇబ్బంది పడుతున్నమని కాలనీవాసులు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గారిని కలిసి వారి సమస్యలు పై వినతి పత్రం సమర్పించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు రోడ్లు మరియు డ్రైనేజీలకు సంబంధించిన అధికారులతో మాట్లాడి పై చెప్పిన కాలనీలో రోడ్లు మరియు డ్రైనేజీలు ఎస్టిమేట్ వేసి నిధులు మంజూరు చేయడం జరిగింది. అట్టి పనులను భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. కాలనీవాసులు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కి బ్రహ్మ రథం పట్టారు. ఎ ఎస్ ఆర్ కాలనీ వాసుల 20 ఏళ్ల నాటి కలను నెరవేర్చిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,సుభాష్ నగర్ కాలనీలో అయ్యా మీరు ఎమ్మెల్యే అయ్యాక మొన్న వర్షాలకు గోదావరి వరద నీరు కాలనీలోకి రాకుండా కరకట్ట నిర్మించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. మీలాంటి ఎమ్మెల్యేని గెలిపించుకోవడం మాకు ఆనందంగా ఉందని తెలిపారు.అశోక్ నగర్ కాలనీలో కరెంటు స్తంభాలు లేక ఇబ్బంది పడుతున్నారని తెలుపగా అధికారులతో తో మాట్లాడి కరెంటు స్తంభాలు వేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్ భోగాల శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, రత్నం రజనీకాంత్,ఎండి నవాబ్ , అరికెల తిరుపతిరావు,పెద్దినేని శ్రీనివాస్ , నర్రా రాము, చుక్క సుధాకర్, మామిడి పుల్లారావు, భీమవరపు వెంకటరెడ్డి, చెగొండి శ్రీనివాస్, దుద్దుకురి సాయిబాబా, బండారు నాగేశ్వరావు, ఒగ్గె రమణ, కాపుల శ్రీను, రసమళ్ళ రాము, యూత్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకట్, పుల్లగిరి నాగేంద్ర, అవునూరి దుర్గ ప్రసాద్, కొప్పుల రాజా, జామిర్, మహిళలు గంగా భారతి , లక్ష్మి కాంతం, కాసింబీ, సాయి కుమారి తదితరులు పాల్గొన్నారు...







## డిజిటల్ కార్డు సర్వే ప్రక్రియను పరిశీలించిన జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్ ఐఏఎస్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 3

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ కార్డు సర్వే ప్రక్రియ లో భాగంగా జిల్లాకు కేటాయించిన ప్రత్యేక అధికారి సీనియర్ ఐఏఎస్ అధికారి సురేంద్రమోహన్ పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డు మరియు ఇల్లందు మండలం పూబల్లి గ్రామంలో నిర్వహిస్తున్న డిజిటల్ కార్డు సర్వేను అధికారులకు తగు సూచనలు చేశారు . ఈ సందర్భంగా ఆయన కుటుంబ సమాచారం ఆధారంగా అధికారులు చేస్తున్న సర్వే తీరును ఆయన పరిశీలించారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా అన్ని వివరాలను సక్రమంగా సేకరించాలన్నారు. నిర్ణీత సమయంలోపు పైలట్ సర్వే ని పూర్తి చేయాలని, ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఒక్క కుటుంబం వివరాలు తప్పిపోకుండా డిజిటల్ సర్వే నిర్వహించాలన్నారు.ఇంటి యజమాని గా మహిళా పేరు ఉండాలని, తదుపరి కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయాలని సూచించారు.అనంతరం కుటుంబ సభ్యుల అంగీకారంతో మొబైల్ ఫోన్ లో ఫొటో తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, కొత్తగూడెం ఆర్డీవో మధు, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ డాకుసింగ్, ఇల్లందు మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి కాంగ్రెస్ నేత ఝాన్సీ రెడ్డికి ప్రమాదం, తీవ్ర గాయాలు

### బట్టల షాప్ ఓపెనింగ్ లో స్టేజి కూలి ప్రమాదం



జనగామ, అక్టోబర్ 3:

తొర్రూర్ లో నూతనంగా బట్టల షాప్ ఓపెనింగ్ లో స్టేజి కూలి ప్రమాదం పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ రెడ్డికి తొర్రూర్ లో నూతనంగా బట్టల షాప్ ఓపెనింగ్ కార్యక్రమంలో లో స్టేజి కూలి ప్రమాదం సంభవించడంతో ఆమెకు తీవ్రగాయాలు అయినట్లు చెబుతున్నారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని నూతనంగా ఏర్పాటు చేసిన కాసం షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి గురువారం పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా కాసం షాపింగ్ మాల్ ముందు ఏర్పాటుచేసిన వేదికపై ఎక్కి ప్రజలకు అభివాదం చేస్తున్న సమయంలో, ఝాన్సీ రెడ్డి తో పాటు మరో సినీ పరిశ్రమకు చెందిన హీరోయిన్ కూడా ఉన్నారని ఆమెను చూడడానికి ఒక్కసారిగా అక్కడి ప్రజలు ఎగబడ్డారని ఈ కారణంగా జరిగిన గుంపు కారణంగా ఒక్కసారిగా వేదిక బరువును ఆపలేక కూలిపోయినట్లు తెలుస్తుంది. దీంతో వేదికపై ఉన్న పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి తో పాటు అందరూ కుప్పకూలిపోయారని ఈ సంఘటనలో ఆవిడకు కి తీవ్ర గాయాలు అయినట్లు చెబుతున్నారు. వెంటనే ఆమెను హాస్పిటల్ కు తరలించి చికిత్స జరిపిస్తున్నారు ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మణుగూరు భగత్ సింగ్ నగర్‌లో డిజిటల్ కార్డు సర్వే ను ప్రారంభించిన పినపాక శాసన సభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 03 (రోమింగ్ న్యూస్) : మణుగూరు భగత్ సింగ్ నగర్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టు సర్వే లో పాల్గొన్న పినపాక ఎమ్మెల్యే శ్రీ పాయం, పాయం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎఫ్డీసీ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సంబంధించి ఈ రోజు సర్వే కార్యక్రమం ప్రారంభించడం జరిగింది అని రాష్ట్రవ్యాప్తంగా ఫ్యామిలీ కార్డు ప్రతి కుటుంబం పొందాలి అని రేషన్ కార్డు ఉన్నవాళ్లు లేనివాళ్లు సర్వే అధికారులు మీ పూర్తి వివరాలు తెలియచేయాలనీ ఈరోజు నుంచి ప్రతి ఇంటికి ప్రతి వీధికి అధికారులు వస్తారు అని వారికీ మీ కుటుంబ వివరాలు పూర్తి స్థాయిలో మీరు చెప్పి అధికారులు అడిగిన వాటికి సమాధానం చెప్పాలని కొత్త కుటుంబాలు పాత కుటుంబంగా ఆ కుటుంబంలో ఇద్దరు కొడుకులు పెళ్లి అయితే వేరే కుటుంబంగా మీ ఇష్టప్రకారమే అధికారులు కూడా సర్వే చేస్తారు కాబట్టి ఈ డిజిటల్ సర్వేని దీన్ని ప్రతి కుటుంబము ప్రతి ఒక్కరు కూడా ఉపయోగించుకోవాలి ఇది ఎంతో ప్రతిష్టాత్మకంగా అందరు కూడా తప్పనిసరిగా ఈ కార్యక్రమంలో మిస్ కాకుండా పూర్తి వివరాలు తెలియచేయాలనీ కుటుంబంలో సంక్షేమ పథకాలు పొందాలన్న మరి బ్యాంకులో ఇవ్వాలన్న డిజిటల్ కార్డు అన్నిటికి ఉపయోగపడుతుంది కాబట్టి ప్రతి ఒక్కలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియ చేసారు ప్రభుత్వ అధికారులు 6 బృందాలుగా విడిపోయి మరి సర్వే కార్యక్రమం చేపట్టుతునరాని తెలియ చేసారు ఈటువంటి మంచి కార్యక్రమం చేపట్టిన మన లిముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియచేసిన లిపినపాక నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధ్రువపత్రాల పరిశీలన పకడ్బందీగా నిర్వహించాలి....

### జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి పాటిల్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 03

డీఎస్సీ 2024 అభ్యర్థుల ద్రౌపత్రాల పరిశీలన సమర్థవంతంగా నిర్వహించాలని అభ్యర్థులకు ఎటువంటి సందేహాలు ఉన్న తక్షణమే నివృత్తి చేస్తూ సానుకూల వాతావరణంలో పరిశీలన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి పాటిల్ సూచించారు. స్థానిక సింగరేణి ఉన్నత పాఠశాలలో డీఎస్సీ 2024 కు 1:3 నిష్పత్తిలో ఎన్నికైన అభ్యర్థుల ద్రోపత్రాలన పరిశీలన సరళిని పరిశీలించిన కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారికి పలు సూచనలు చేశారు. ధ్రువపత్రాల పరిశీలన ఐదవ తేదీ కల్లా పూర్తి కావలసి ఉన్నందున మరికొంతమంది సిబ్బందిని నియమించుకొని పరిశీలనా ప్రక్రియ త్తగతిన పూర్తి చేయాలని అలాగే అభ్యర్థులకు గాని పరిశీలకులకు గాని ఎటువంటి సందేహాలు వచ్చినా వెంటనే రాష్ట్ర అధికారులతో సమన్వయం చేసుకొని సందేహాన్నివృత్తిని చేసుకొని ఎటువంటి దోషాలకు తావు లేకుండా పరిశీలన పూర్తి చేయాలని ఆదేశించారు. అభ్యర్థులతో మాట్లాడుతూ ఎటువంటి ఆందోళనకు గురికాకుండా ధ్రువపత్రాల పరిశీలన పూర్తి చేయించుకుని వెళ్లాలని తెలిపారు. అనంతరం వివిధ కౌంటర్లలో రూపాత్రాలను పరిశీలిస్తున్న సిబ్బందితో మాట్లాడి పరిశీలనా సరళిని తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. వచ్చిన అభ్యర్థులకు సరైన మార్గదర్శకత్వం వహిస్తూ పరిశీలన ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహిస్తున్న విద్యాశాఖను అభినందించారు.

## రైతాంగానికి అండగా రేవంత్ ప్రభుత్వం

### రానివారికి 2లక్షల రుణమాఫీని పూర్తి చేస్తాం

### గజ్వేల్ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణంలో మంత్రి తుమ్మల

సిద్దిపేట,అక్టోబర్ 3 : తల తాకట్టు పెట్టి అయినా రైతాంగానికి అండగా ఉంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. త్వరలోనే రూ. 2 లక్షల రుణ మాఫీనీ పూర్తిచేస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. గురువారం నాడు గజ్వేల్ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొండా సురేఖ, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగించిన మంత్రి తుమ్మల గత ప్రభుత్వాలు రైతు రుణమాఫీపై మాట కూడా మాట్లాడలేదు. దేశంలో ఏ రైతు పండించని పంటలు మన రైతులు పండిస్తున్నారు. ప్రతి గింజను మార్కెట్ ధర కంటే ఎక్కువకు ప్రభుత్వమే కొని రైతులను ఆదుకుంటాం. రైతును దగా చేసిన వాళ్ల మాటలు నమ్మవద్దు. మేము ఇచ్చిన హామీలన్నింటినీ పూర్తిగా అమలు చేస్తాం. సంవత్సరం లోపు రూ. 300 కోట్లతో జిల్లాలో పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ ఓపెన్ చేస్తాం అన్నారు. పామ్ ఆయిలో రాష్ట్రంలో, దేశంలోనే సిద్దిపేట జిల్లా మొదటిస్థానంలో ఉండాలి. ఇతర దేశాల నుండి లక్ష కోట్లు పెట్టు ఆయిల్ కొంటున్నాము. ఇప్పటికే 11 వేల ఎకరాలు సాగు అవుతుంది. ఇంకా 11 వేల ఎకరాలకు పెంచాలి. భారత దేశానికి కావలసిన ఆయిల్ మొత్తం తెలంగాణ ఇస్తుందని రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి చెప్పారని మంత్రి తుమ్మల చెప్పుకొచ్చారు. రైతాంగానికి ఎక్కడ ఇబ్బంది వచ్చినా వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మరోమంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు 1వ తేది నుండి అందుబాటులోకి వస్తాయి. గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ అనేక అబద్ధపు హామీలు ఇచ్చారు. నాటి ప్రభుత్వంలో ప్రజలను ఇబ్బందులకు గురి చేసే విధంగా రాచరికపు నిర్ణయాలు తీసుకున్నారు. శాసన సభ్యునీ హోదాలో ఇంత వరకు నియోజకవర్గంలో అడుగుపెట్టలేదు. బీజేపీ, బీఆర్‌ఎస్ రైతు వ్యతిరేఖ చట్టాలు తీసుకువచ్చాయి. దేశ ఆర్థిక వ్యవస్థకు రైతాంగం అండగా ఉంది. గత ప్రభుత్వం రైతాంగానికి ఇవ్వవలసిన పనిముట్లను వాళ్ళ కార్యకర్తలకు ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆ విధంగా కాకుండా చిన్న, సన్నకారు రైతులకే వ్యవసాయ పనిముట్లు అందజేస్తాం అని మంత్రి పొన్నం ప్రభాకర్ రైతులకు భరోసా ఇచ్చారు. బీఆర్‌ఎస్, బీజేపీలపై మంత్రి కొండా సురేఖ సంచలన ఆరోపణలు చేశారు. కవిత కోసం బీఆర్‌ఎస్, బీజేపీ మధ్య ఒప్పందాలు జరిగాయని.. అందుకే ఆమె బెయిల్‌పై బయటకు వచ్చారన్నారు. గజ్వేల్ ప్రజలు అనుకుంటే ఏదైనా సాధిస్తారని నమ్మకం ఉంది. మెదక్ ఎంపీ అభ్యర్థిగా బీజేపీని గెలిపించేందుకు బీఆర్‌ఎస్.. బీజేపీతో చీకటి ఒప్పందం చేసుకుంది. ఎంపీలుగా బీజేపీని గెలిపిస్తామని, కవితని వదిలిపెట్టాలని ముందే అమిత్ షాతో ఒప్పందం చేసుకున్నారు. ప్రజలకు ఏ విధంగా సేవ చేయాలా అని మేము చూస్తుంటే.. బీఆర్‌ఎస్ పార్టీ మాత్రం ప్రజలను తప్పు దారి పట్టిస్తోంది. సోషల్ మీడియా ద్వారా తప్పుడు వార్తలు, రాతలు రాపిస్తూ కేటీఆర్ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు. ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వాల్సిన ప్రతిపక్షం ఇంతవరకు నియోజకవర్గంలో కానీ, అసెంబ్లీలో కానీ అడుగుపెట్టలేదు. గజ్వేల్ ఎమ్మెల్యే ఉన్నాడా లేడా అనేది ప్రశ్నగా ఉంది. ప్రభుత్వానికి సూచనలు ఇవ్వాలి కానీ అడ్డుపడితే ఊరుకునేది లేదని అంటూ విపక్షాలకు మంత్రి మాస్ వార్నింగ్ ఇచ్చారు.

## కూల్చివేతలకు అధికారులు తాత్కాలిక బ్రేక్

### ఇళ్ళు ఖాళీ చేయక పోవడంతో నిర్ణయం

హైదరాబాద్,అక్టోబర్ 3 : మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌లో భాగంగా మూసీ పరివాహక ప్రాంతాల్లో ఆక్రమణల తొలగింపుకు బ్రేక్ పడింది. శంకర్ నగర్, మూసానగర్‌లో స్థానికులు ఇళ్ళు ఖాళీ చేయక పోవడంతో అధికారులు కూల్చివేతలను నిలిపివేశారు. ఈ కూల్చివేతలకు రెవెన్యూ అధికారులు తాత్కాలిక బ్రేక్ ఇచ్చారు. ఓల్డ్ మలక్‌పేట్, శంకర్‌నగర్‌లో 450 ఇళ్లను అధికారులు గుర్తించారు. ఇప్పటి వరకు 140 ఇళ్లు కూల్చివేసి బాధితులను చంచల్‌గూడలో ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్లకు తరలించారు. ఖాళీ చేసిన ఇళ్లను ఇప్పటి వరకు అధికారులు కూల్చివేశారు. అయితే కొంతమంది బాధితులు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు కేటాయించినప్పటికీ ఖాళీ చేయని పరిస్థితి. హైదరాబాద్ శివారులో డబుల్ బెడ్‌రూంలు కేటాయించారని.. ఒక్కో ఇంట్లో 16 మంది ఉన్న వారికి డబుల్ బెడ్ రూంలు ఏం సరిపోతాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారంతా ఇళ్లు ఖాళీ చేయని నేపథ్యంలో అధికారులు కూల్చివేతలకు కాస్త బ్రేక్ ఇచ్చారు. అయితే బాధితులకు డబుల్ బెడ్ రూమ్‌తో పాటు 25 వేల సహాయాన్ని ప్రభుత్వం అందజేస్తున్న విషయం తెలిసిందే. ఃూగా.. ఆపరేషన్ మూసీలో భాగంగా రెండు రోజుల క్రితమే మూసీపరివాహక ప్రాంతాల్లో ఇళ్లను కూల్చివేసే పనులను ప్రారంభించారు రెవెన్యూ అధికారులు. ఖీః- చీ అని రాసి, ఇళ్ళు ఖాళీ చేసిన వాటిని అధికారులు కూల్చివేస్తున్నారు. ఎలాంటి అవాంతరాలు జరుగకుండా భారీ బందోబస్తు నడుమ ఇళ్లను కూల్చివేశారు. మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌ను తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌ను వరదల నుంచి రక్షించేందుకు, ఆక్రమణకు గురైన మూసీ నది పరివాహక ప్రాంతాలను పునరుద్ధరించి, కాలుష్య కోరల నుంచి మూసీని కాపాడేందుకు ప్రభుత్వం మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టింది.అధికారులు ముందుగా మూసీ నది ఎఫ్‌టీఎల్ పరిధిని సర్వే చేశారు. అందులో దాదాపు 16 వేల నివాసాలు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నట్లు తేలింది. ఇందులో పేద, మధ్యతరగతి వారు నివసిస్తున్నారు. దీంతో ప్రభుత్వం.. మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌లో భాగంగా ఎఫ్‌టీఎల్ పరిధిలో నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న పేదలకు ఉచితంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళు ఇవ్వాలని నిర్ణయించింది. అందుకోసం ఇప్పటికే జీఓ కూడా జారీ చేసింది. అయితే డబుల్ బెడ్రూమ్‌లు ఎవరికి ఇవ్వాలనే దానిపై తాజాగా రెవెన్యూ అధికారులు సర్వే చేసి.. గుర్తించి ఇళ్లపై ఖీః-చీ (ఖీతిల।సశి।ట ఇలీబిస।ప।) అని రాశారు. అయితే పలు ప్రాంతాల్లో మార్క్ సర్వే చేసిన అధికారులు స్థానికులు అడ్డుకున్నారు. అధికారులపై తిరగబడ్డారు. దీంతో పలు ప్రాంతాల్లో ఉద్రిక్త వాతావరణ నెలకొంది. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికీ పలువురు స్థానికులు ఆందోళనకు దిగారు. మూసీ రివర్ బెడ్‌లో ఉన్న ఇళ్లు, వాటి యాజమానుల వివరాలు నమోదు చేసేందుకు వచ్చిన అధికారులను పలు ప్రాంతాల్లో నివాసితులు అడ్డుకున్నారు. చివరకు పోలీసు బందో బస్తు నడుమ మార్క సర్వేను అధికారులు కొనసాగించారు.

## తిరుపతి లడ్డూలో కల్తీ వ్యవహారం

### విచారణ నేటికి వాయిదా వేసిన సుప్రీం

న్యూఢిల్లీ,అక్టోబర్ 3 : తిరుపతి శ్రీవారి లడ్డూ ప్రసాదంలో నెయ్యికల్తీ అంశంపై విచారణను సుప్రీంకోర్టు శుక్రవారం ఉదయం పదిన్నరకు వాయిదా వేసింది. కేంద్ర దర్యాప్తు సంస్థల విచారణపై కేంద్రం అభిప్రాయం చెప్పేందుకు రేపటి వరకూ సమయం కావాలని సొలిసిటర్ జనరల్ కోరడంతో విచారణ ప్రారంభమైన వెంటనే ధర్మాసనం శుక్రవారం ఉదయం పదిన్నకు కేసును వాయిదా వేస్తూ నిర్ణయం ప్రకటించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రెస్ మీట్ పెట్టి లడ్డూ కల్తీ అంశం గురించి ప్రకటించి నందున సిట్ విచారణపై సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యక్తం చేసింది. అందుకే కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ చేయించే అంశంపై కేంద్ర ప్రభుత్వ అభిప్రాయాన్ని కోరింది. అయితే కేంద్రం ఇంకా ఎలాంటి నిర్ణయం చెప్పకపోవడంతో సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాయిదా కోరారు. శుక్రవారం ఉదయం పదిన్నర గంటలకు జరిగే విచారణలో కేంద్రం చెప్పే అభిప్రాయాన్ని బట్టి సుప్రీంకోర్టు లడ్డూ కల్తీ అంశాన్ని ఏ దర్యాప్తు సంస్థ విచారణ చేయాలన్నది ఖరారు చేస్తారు. ఆ తర్వాత ఆయా సంస్థలు విచారణ ప్రారంభించే అవకాశం ఉంది. ఇప్పటికే ఏపీ ప్రభుత్వం సీనియర్ ఐపీఎస్ అధికారి సర్వశ్రేష్ఠ త్రిపాఠి నేతృత్వంలో ఓ సిట్ ను నియమించింది. వారునాలుగు రోజుల పాటు తిరుమలతో పాటు ఏఆర్ డెయిరీలో కూడా పరిశీలించారు. అనేక వివరాలు తెలుసుకున్నారు. ప్రాథమిక నివేవది సిద్ధం చేసే టప్పటికీ సుప్రీంకోర్టు వ్యతిరేక వ్యాఖ్యలు చేయడంతో దర్యాప్తు నిలిపివేయాలని డీజీపీ నిర్ణయించుకున్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారమే తదుపరి విచారణ ఉంటుందని తెలిపారు. ఒక వేళ సిట్ కు అనుమతి ఇస్తే.. విచారణ కొనసాగించే అవకాశం ఉంది. సీబీఐ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలకు అనుమతి ఇస్తే.. ఆయా సంస్థలు కేసును టేకప్ చేసుకునే అవకాశాలు ఉన్నాయి. అయితే పిటిషనర్లు మాత్రం.. ఎవరు దర్యాప్తు చేసినా సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పర్యవేక్షణ ఉండాలని కోరుతున్నారు.



# ట్రిపుల్ ఆర్ నిర్వాసితులకు భూమి ఇవ్వాలి

### తగిన నష్టపరిహారం ఇవ్వకుంటే ఆందోళన తప్పదు
### ప్రభుత్వాన్ని హెచ్చరించిన ఎంపీ ఈటెల రాజేందర్

**హైదరాబాద్, అక్టోబర్ 3 :** ఓఆర్ఆర్ నుంచి రీజనల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్ ఆర్) వరకు ప్రధానమైన నాలుగు రహదారులు విస్తరణ విషయంలో భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు వెంటనే నష్టపరిహారం లేదా భూమి కేటాయించాలని మల్కాజ్‌గిరి బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భూ నిర్వాసితులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని హెచ్చరించారు. పేద రైతుల స్థలాలను గుంజుకుని రైతులను బిచ్చగాళ్లను చేస్తానంటే ఎవరు ఊరుకోరని ఆయన హెచ్చరించారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదని అన్నారు. హైదరాబాద్ ధర్నాచౌక్‌లో ట్రిపుల్ ఆర్ రోడ్డు విస్తరణ సందర్భంగా భూనిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థలాలు కోల్పోయిన రైతులకు ప్రత్యామ్నాయంగా స్థలాలు, ఆర్థిక సహకారాన్ని అందించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ట్రిపుల్ ఆర్ చుట్టుపక్కల ఉన్న రైతులం తా పెద్ద సంఖ్యలో ఈ ధర్నాలో పాల్గొన్నారు. ఈ ధర్నాలో బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్,బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలా శేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మాజీ ఎంపీ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, ఐక్య వేదిక నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. రోడ్డు విస్తరణ సందర్భంగా భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం, స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. అలా కాకుండా రైతులను పట్టించుకోకుండా బిచ్చగాళ్లను చేస్తామంటేఎవరూ ఊరుకోరని ఈటల రాజేందర్ హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వస్తే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకెళ్లి రీజనల్ రింగ్ రోడ్డు భూ నిర్వాసితులకు తన వంతు న్యాయం చేస్తానని ఈటల రాజేందర్ హామీ ఇచ్చారు.

# కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌కు ఊరట

### ఐదు రోజుల బెయిల్ మంజూరు చేసిన కోర్టు



**హైదరాబాద్, అక్టోబర్ 3 :** ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌కు రంగారెడ్డి కోర్టులో కాస్త ఊరట లభించింది. జానీ మాస్టర్‌కు కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. కేవలం ఐదు రోజులు మాత్రమే బెయిల్ మంజూరు చేస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. నేషనల్ అవార్డు తీసుకోవడం కోసం జానీ మాస్టర్‌కు ఈనెల 6వ తేదీ నుంచి 10వ తేదీ వరకు రంగారెడ్డి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ప్రస్తుతం చంచల్ గూడా జైలులో జానీ మాస్టర్ ఉన్నారు. బెయిల్ మంజూరు అయిన నేపథ్యంలో 6న జైలు నుంచి విడుదలయ్యే అవకాశం ఉంది. కాగా.. అసిస్టెంట్ మహిళా కొరియోగ్రాఫర్‌పై లైంగిక దాడి ఆరోపణలు ఎదుర్కుంటున్న జానీ మాస్టర్‌ను గత నెలలో పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. గోవాలో జానీ మాస్టర్‌ను రాజేంద్ర నగర్ ఎస్‌వోటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గోవా స్థానిక కోర్టులో ప్రవేశపెట్టి పీటీ వారెంట్ తీసుకుని హైదరాబాద్‌కు తరలించారు. రాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పర్‌పల్లిలోని 13వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ముందు హాజరుపరిచారు. పోలీసులు సమర్పించిన ఆధారాలను పరిశీలించి, ఇరువర్గా ల వాదనలూ విన్న న్యాయమూర్తి.. అక్టోబరు 3వ తేదీ వరకు (14 రోజుల) రిమాండ్ విధించారు. దీంతో ప్రస్తుతం చంచల్‌గూడ్ జైలులో ఉన్నారు. అలాగే జానీ మాస్టర్‌ను కస్టడీకి కోరుతూ పిటిషన్ దాఖలవగా.. నాలుగు రోజుల పాటు కస్టడీ విధిస్తూ రంగారెడ్డి కోర్టు తీర్పునిచ్చింది. దీంతో జానీమాస్టర్‌ను నాలుగు రోజుల పాటు నార్సింగ్ పోలీసులు విచారించారు. పోలీసుల కస్టడీలో బాధితురాలే తనను వేధింపులకు గురిచేసిందంటూ జానీ మాస్టర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అలాగే ఈ అంశానికి సంబంధించి జానీ మాస్టర్ భార్య సుమలత ఫిల్మ్ ఛాంబర్‌కు ఫిర్యాదు చేసింది. ఐదు సంవత్సరాలుగా నరకం అంటే ఏంటో తనకు చూపించిందని.. ఆత్మహత్యాయత్నం చేసుకునే వరకు తీసుకెళ్లిందని పేర్కొంది. తన భర్త జానీపై లేని పోనీ ఆరోపణలు చేసిన మహిళా కొరియోగ్రాఫర్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఫిర్యాదు నేపథ్యంలో సుమలత నుంచి ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ వివరణ కోరింది. దీంతో వివరణ ఇచ్చేందుకు నిన్న (బుధవారం) ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కమిటీ ముందు సుమలత హాజరయ్యారు.

మహిళా కొరియోగ్రాఫర్‌కు సంబంధించిన అన్ని ఆధారాలను ఫిల్మ్ ఛాంబర్ కమిటీకి జానీ మాస్టర్ భార్య అందించారు. సుమలత దగ్గర నుంచి ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కమిటీ సభ్యులు వివరాలు సేకరించారు.

# కేసీఆర్ కనిపించకపోవడంలో కేటీఆర్ పాత్ర

## ఫామ్‌హౌజ్‌లో ఏమైనా చేశాడేమోనని అనుమానం

## ప్రజలు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి కేసు పెట్టండి

- కేటీఆర్‌ను వదలని కొండా సురేఖ
- మరోమారు ఘాటు విమర్శలు చేసిన మంత్రి

**సిద్దిపేట, అక్టోబర్ 3 :** భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై మంత్రి కొండా సురేఖ మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. గజ్వేల్ పర్యటన సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. సోషల్ మీడియాను అడ్డం పెట్టుకొని తమపై పిచ్చి రాతలు రాయిస్తున్నారని మండిపడ్డారు. తొమ్మిది హామీలు అమలు చేస్తే పదో హామీ ఎందుకు ఇవ్వలేదని కేటీఆర్ ప్రశ్నిస్తున్నారు. పదవీ కాంక్షతో కేసీఆర్‌ని కేటీఆరే ఏదో చేశారన్న ప్రచారం జరుగుతోంది. కేటీఆర్ సీఎం అనుకుని పిచ్చి నిర్ణయాలు తీసుకున్నారు. భారాస ఓడిపోవడానికి ప్రధాన కారణం ఆయనే. బడ్జెట్ రోజు అసెంబ్లీకి వచ్చిన కేసీఆర్ మళ్లీ కనిపించలేదు. ఫామ్‌హౌస్‌లో ఏం చేస్తున్నారో తెలియదు. గజ్వేల్‌లో కేసీఆర్ కనిపించడంలేదని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తాం. పార్లమెంట్ ఎన్నికల్లో సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గాల్లో భాజపా, భారాస మధ్య చీకటి ఒప్పందం జరిగింది. కవిత బెయిల్ కోసం ప్రధానితో మాట్లాడి ఒప్పందం చేసుకుని.. భారాస నుంచి భాజపాకు క్రాస్ ఓటింగ్ జరిగిందని కొండా సురేఖ ఆరోపించారు. కేటీఆర్‌కి పదవి కాంక్ష ఎక్కువ.. కేసీఆర్‌న్ని ఫామ్ హౌజ్ లోపల కేటీఆర్ గొంతు పిసికిండో ఏమోనన్న అనుమానం వస్తుందని తీన్మార్ మల్లన్న అంటున్నారు. మరీ



తీన్మార్ మల్లన్న అనుమానం వ్యక్తం చేసినట్లు ఫామ్‌హౌస్‌లో ఏం జరిగిందో ఏమో కానీ.. గత కొన్ని రోజులుగా కేసీఆర్ మాత్రం కనిపించడం లేదని మంత్రి సురేఖ హాట్ కామెంట్స్ చేశారు. గజ్వేల్ నియోజవర్గం నుండి గెలిచిన వ్యక్తి సలహాలు ఇవ్వమంటే ఎక్కడున్నాడో తెలియదని.. మిమ్మల్ని గెలిపించిన గజ్వేల్ ప్రజలకు కష్టం వస్తే ఎవరికి చెప్పుకోవాలని కేసీఆర్‌ని నిలదీశారు. మా ఎమ్మెల్యే కనబడటం లేదని పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టమని కోరుతున్నానని గజ్వేల్ ప్రజలకు సూచించారు. మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్‌లో కాంగ్రెస్ పార్టీ ఎందుకు గెలువలేకపోయిందనే భావన నాలో ఉందన్నారు. బీజేపీకి బీఆరెస్ అమ్ముడుపోవడం వల్లనే కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు మెదక్‌లో ఓటమి పాలయ్యారని ఆరోపించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవిత జైల్ నుండి బయటికి రావడం కోసం చీకటి ఒప్పందం చేసుకున్నారని విమర్శించారు. మెదక్‌లో మేము గెలువకున్న సరే బీజేపీని గెలిపించాలనే విధంగా బీఆర్ఎస్ పని చేసిందని మండిపడ్డారు. ప్రజలకు సేవ చేయడానికి మేము ముందుకు పోతుంటే.. పనికి మాలిన సోషల్ మీడియాతో కాంగ్రెస్ పార్టీపై కేటీఆర్ తప్పడు ప్రచారం చేయిస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమి పాలుకావడానికి ప్రధాన కారణం కేటీఆర్ అని మంత్రి కొండా సురేఖ ఆరోపించారు. అధికారం కోల్పోయే సరికి కేటీఆర్‌కి మతిభ్రమించి తిరుగుతున్నాడని ఫైర్ అయ్యారు. హైడ్రా, మూసీ అంటూ కేటీఆర్ ప్రజల్లో ప్రలోభాలకు తెరలేపు తున్నాడని.. అస్సలు మూసీ ప్రక్షాళనకు తెరలేపింది బీఆర్ఎస్ పార్టీనేనని గుర్తు చేశారు. ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకిస్తూ ప్రజల్లో ప్రలోభాలకు తెరలేపితే ఊపేక్షించబోమని.. ఇకనైనా ఒళ్ళు దగ్గర పెట్టుకుని ఉండాలని ఈ వేదిక ద్వారా హెచ్చరిస్తున్నానని సురేఖ వార్నింగ్ ఇచ్చారు.

# రియల్ వ్యాపారం చేస్తున్న రేవంత్ రెడ్డి

- ఫోర్త్ సిటీ ఓ కల్పిత నగరం మాత్రమే
- ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ వ్యాఖ్య

**హైదరాబాద్, అక్టోబర్ 3 :** సీఎం రేవంత్.. రియల్ ఎస్టేట్ ఏజెంట్‌గా పని చేస్తున్నారు అంటూ బిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ వ్యాఖ్యలు చేశారు. ఈ మే-రకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై గౌడ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. 69 కిలోమీటర్ల మేర మెట్రోను పూర్తి చేసి ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు. మెట్రో రైలును రాయదుర్గం నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ వరకు తీసుకువెళ్లాలని కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారన్నారు. రెండవ దశ మెట్రో పనులకు రూ.24 వేల కోట్లు బ్జడెట్ పెడితే.. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రూ.11 కోట్లు బడ్జెట్‌లో పెట్టిందన్నారు. ఫోర్త్ సిటీ ఒక కల్పిత నగరం అని.. ఫోర్త్ సిటీ అంటే పేపర్ పైన లేని నగరం అంటూ వ్యాఖ్యలు చేశారు. ఫోర్త్ సిటీకి మెట్రో తీసుకువెళ్తామని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారని.. ఊహల నగరం కోసం హైదరాబాద్ నగరాన్ని సీఎం రేవంత్ రెడ్డి విస్మరిస్తున్నారని మండిపడ్డారు. రియల్ ఎస్టేట్ దందా కోసమే ఫోర్త్ సిటీ అని సీఎం అంటున్నారన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి మెట్రో అవసరం ఉందని గతంలో ఎంపీగా రేవంత్ రెడ్డి చెప్పారని గుర్తుచేశారు. అయితే కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలను రేవంత్ మోసం చేశారన్నారు. రియల్ ఎస్టేట్ కోసమే మూసీ బ్యూటిఫికేషన్ అని సీఎం అంటున్నారని.. రేవంత్ రెడ్డి



నిర్ణయాలతో ప్రజల భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీరుతో హైదరాబాద్ నగరంలో ఎవరూ సంతోషంగా లేరన్నారు. హైదరాబాద్ హెల్త్ సిటీ గురించి ప్రభుత్వానికి ఊసే లేదన్నారు. హైదరాబాద్ నగరంపై ప్రభుత్వానికి క్లారిటీ లేదని.. సిటీ నుంచి ఒక్క మంత్రి లేరన్నారు. ప్రజాపాలన పేరుతో రేవంత్ రెడ్డి ఎవరిని కలుస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలో పాలన పడకేసిందని ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ విమర్శలు గుప్పించారు.

# సుప్రీం తీర్పుకు భిన్నంగా రేవంత్ వైఖరి

- డీఎస్సీ ఫలితాల్లో అమలు కాని రిజర్వేషన్
- 9న నిరసలనకు మందకృష్ణ పిలుపు

**హైదరాబాద్, అక్టోబర్ 3 :** సుప్రీం కోర్టు ఆగస్ట్ 1వ తేదీన ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పునకు సీఎం రేవంత్ రెడ్డి విరుద్ధంగా వ్యవరిస్తున్నారని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ చేసే హక్కు రాష్ట్ర ప్రభత్వానికి ఉందని సుప్రీం కోర్టు చెప్పిందని తెలిపారు. ఆ తీర్పు వెలువడిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి స్పందించారని.. ... అందరికన్నా ముందు తీర్పును స్వాగతించారని గుర్తుచేశారు. డీఎస్సీ ఫలితాలు విడుదల చేశారని .. 9 వ తేదీన నియామక పత్రాలు ఇస్తామన్నారని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన తర్వాత డీఎస్సీ పరీక్షలు జరిగాయని చెప్పారు. డీఎస్సీ ఫలితాలు ప్రకటించారని.. వర్గీకరణ విసయంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. చట్ట సభలో ఇచ్చిన మాటకి విరుద్ధంగా చేస్తున్నారని మండిపడ్డారు. సుప్రీం తీర్పు అనంతరం పంజాబ్ , తమిళనాడు ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కమిటీ వేసి అనంతరం అమలు చేస్తామని రేవంత్ చెప్పారని .. ఇప్పటి వరకు ఈ విషయంపై ఎందుకు నిర్ణయం తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అధిష్ఠానం ఒత్తిడి ఒకవైపు , ఇంకోవైపు



రాష్ట్రంలో మాలల ఒత్తిడి వల్ల వర్గీకరణ అమల్లో వెనుకాడరని అన్నారు. 9 వ తేదీన నల్ల జెండాలతో అన్ని జిల్లాలో నిరసన తెలపాలని మంద కృష్ణ మాదిగ పిలుపునిచ్చారు.



# తిరుపతి లడ్డూలో కల్తీ వ్యవహారం

### విచారణ నేటికి వాయిదా వేసిన సుప్రీం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 3 :** తిరుపతి శ్రీవారి లడ్డూ ప్రసాదంలో నెయ్యికల్తీ అంశంపై విచారణను సుప్రీంకోర్టు శుక్రవారం ఉదయం పదిన్నరకు వాయిదా వేసింది. కేంద్ర దర్యాప్తు సంస్థల విచారణపై కేంద్రం అభిప్రాయం చెప్పేందుకు రేపటి వరకూ సమయం కావాలని సొలిసిటర్ జనరల్ కోరడంతో విచారణ ప్రారంభమైన వెంటనే ధర్మాసనం శుక్రవారం ఉదయం పదిన్నకు కేసును వాయిదా వేస్తూ నిర్ణయం ప్రకటించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రెస్ మీట్ పెట్టి లడ్డూ కల్తీ అంశం గురించి ప్రకటించి నందున సిట్ విచారణపై సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యక్తం చేసింది. అందుకే కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ చేయించే అంశంపై కేంద్ర ప్రభుత్వ అభిప్రాయాన్ని కోరింది. అయితే కేంద్రం ఇంకా ఎలాంటి నిర్ణయం చెప్పకపోవడంతో సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాయిదా కోరారు. శుక్రవారం ఉదయం పదిన్నర గంటలకు జరిగే విచారణలో కేంద్రం చెప్పే అభిప్రాయాన్ని బట్టి సుప్రీంకోర్టు లడ్డూ కల్తీ అంశాన్ని ఏ దర్యాప్తు సంస్థ విచారణ చేయాలన్నది ఖరారు చేస్తారు. ఆ తర్వాత ఆయా సంస్థలు విచారణ ప్రారంభించే అవకాశం ఉంది. ఇప్పటికే ఏపీ ప్రభుత్వం సీనియర్ ఐపీఎస్ అధికారి సర్వశ్రేష్ఠ త్రిపాఠి నేతృత్వంలో ఓ సిట్ ను నియమించింది. వారునాలుగు రోజుల పాటు తిరుమలతో పాటు ఏఆర్ డెయిరీలో కూడా పరిశీలించారు. అనేక వివరాలు తెలుసుకున్నారు. ప్రాథమిక నివేవది సిద్ధం చేసే టప్పటికీ సుప్రీంకోర్టు వ్యతిరేక వ్యాఖ్యలు చేయడంతో దర్యాప్తు నిలిపివేయాలని డీజీపీ నిర్ణయించుకున్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారమే తదుపరి విచారణ ఉంటుందని తెలిపారు. ఒక వేళ సిట్ కు అనుమతి ఇస్తే.. విచారణ కొనసాగించే అవకాశం ఉంది. సీబీఐ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలకు అనుమతి ఇస్తే.. ఆయా సంస్థలు కేసును టేకప్ చేసుకునే అవకాశాలు ఉన్నాయి. అయితే పిటిషనర్లు మాత్రం.. ఎవరు దర్యాప్తు చేసినా సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పర్యవేక్షణ ఉండాలని కోరుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్తలపై నమ్మకం లేదంటున్నారు. అయితే ఇలాంటి కేసులను సుప్రీంకోర్టు తమ పర్యవేక్షణలో దర్యాప్తు చేయిస్తుందా లేదా అన్నదానిపై న్యాయనిపుణుల్లో సందేహాలు ఉన్నాయి. ఆరోపణలు ఎదుర్కొంటున్న వైవీ సుబ్బారెడ్డి కూడా పిటిషన్ దార్లలో ఉండటంతో.. ఆయన కోసం దర్యాప్తు సంస్థల విశ్వసనీయతను ప్రశ్నించబోరని న్యాయనిపుణులు చెబుతున్నారు. శుక్రవారం జరిగే విచారణలో ఏ సంస్థ దర్యాప్తు చేయాలన్నది ఖరారు చేసే అవకాశం ఉంది.



# దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**బాలాత్రిపుర సుందరిగా దర్శనమిచ్చిన దుర్గమ్మ**
**అమ్మవారి ఆలయాల్లో నవరాత్రి శోభ**

**విజయవాడ, అక్టోబర్ 3 :** తెలుగు రాష్ట్రాల్లో దేవీ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా మొదలయ్యాయి. ప్రధాన ఆలయాల్లో శరన్నవరాత్రి వేడుకలు సాగుతున్నాయి. ఈ నెల 3 నుంచి 11 వరకు నిర్వహించే ఉత్సవాల్లో అమ్మవారు రోజుకో రూపంలో దర్శనం ఇవ్వనున్నారు. విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో దేవీనవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఏపీలోని పలు అమ్మవారి ఆలయాల్లో నవరాత్రి ఉత్సవాల సందడి నెలకొంది. తొమ్మిది రోజుల పాటు నవరాత్రి ఉత్సవాలు జరుగనున్నాయి. రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల్లో ఇప్పటికే శరన్నవరాత్రి ఉత్సవాలు మొదలయ్యాయి. తెల్లవారుజాము నుంచే అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అలంకరించారు. వివిధ నైవేద్యాలను సమర్పించారు. భక్తులు కూడా తెల్లవారుజాము నుంచే ఆలయాలకు క్యూ కట్టారు. ఉత్సవాల్లో భాగంగా రోజుకొక రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. తొమ్మిది రోజుల పాటు వివిధ రూపాలలో భక్తులకు దర్శనమిస్తుంటారు అమ్మవారు. నేటి నుంచి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమవగా.. చివరి రోజు దుర్గాష్టమితో శరన్నవరాత్రి ఉత్సవాలు ముగియనున్నాయి. ఈరోజు ఒక్కో ఆలయంలో ఒక్కో రూపంలో ఆ దుర్గమ్మ భక్తులకు దర్శనమిస్తారు. తొలిరోజు విజయవాడలో శ్రీ బాలా త్రిపుర సుందరి దేవిగా అమ్మవారు దర్శనమిస్తున్నారు. ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు అమ్మవారికి స్నాపనాభిషేకం అనంతరం 9 గంటలకు దర్శన భాగ్యం కల్పించారు. తొలిరోజు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవిగా దర్శనమిస్తున్న అమ్మవారిని చూసేందుకు తెల్లవారుజామున 4గంటల నుంచే వినాయకుని గుడి వద్ద క్యూ లైన్‌లో భక్తులు వేచి ఉన్నారు.

# కొండా సురేఖను బర్తరఫ్ చేయాలి

**సిఎం రేవంత్ ఎందుకు స్పందించడం లేదు**
**రాజకీయం కోసం సినిమావాళ్లను అవమానిస్తారా**
**మండిపడ్డ బిఆర్‌ఎస్ నేత దాసోజు శ్రవణ్**



**హైదరాబాద్, అక్టోబర్ 3 :** అక్కినేని నాగచైతన్య, సమంత విడిపోవడానికి మాజీ మంత్రి కేటీఆరే కారణమంటూ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనాన్ని సృష్టిస్తోంది. ఈ వ్యాఖ్యలను ప్రతీఒక్కరూ ఖండిస్తున్నారు. సినీ ప్రముఖులు మంత్రి వ్యాఖ్యలను తప్పుబడుతున్నారు. తాజాగా మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై బీఆర్‌ఎస్ నేత దాసోజు శ్రవణ్ స్పందించారు. కొండా సురేఖను రాహుల్ గాంధీ మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కొండా సురేఖ వ్యాఖ్యలపై రేవంత్ రెడ్డి ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. కొండా సురేఖ మాటలు రాజకీయాలు అంటే అసహ్యం వేస్తోందన్నారు. కొండా సురేఖ రాజకీయం కోసం సినిమా పరిశ్రమ వాళ్ళను అవమానించారన్నారు. సినిమా పరిశ్రమలో ఉన్న వాళ్ళను తప్పుడు వ్యక్తులుగా మంత్రి చిత్రీకరించారన్నారు. మంత్రి పొంగులేటి కుమారుడి చేతి వాచ్ వ్యవహారంలో ఈడీ రైడ్స్ జరిగాయని బీఆర్‌ఎస్ నేత అన్నారు. పొంగులేటి ఇంట్లో 1600 కోట్లు దొరికినట్లు ప్రచారం జరిగిందని.. బంగారం పెద్ద మొత్తంలో దొరికినట్లు తెలిస్తుందన్నారు. పొంగులేటి నివాసంలో ఏం దొరికిందో ఈడీ ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. లెక్కకు మించిన ఆదాయం దొరికితే ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. రైడ్స్ తర్వాత గౌతమ్ ఆదానీ, పొంగులేటి, సునీల్ కనుగోలు ఐటీసీ కోహినూర్‌లో భేటీ అయ్యారని తెలిపారు. గౌతమ్ ఆదానీని అడ్డం పెట్టుకుని ఈడీ కేసుల నుంచి పొంగులేటి బయటపడే ప్రయత్నం చేస్తున్నారా అని ప్రశ్నించారు. బీజేపీతో అంటకాగే వ్యాపారవేత్తతో కాంగ్రెస్ నేతలకు ఏం పని అని అడిగారు. ప్రభుత్వపరమైన మీటింగ్ అయితే హోటల్‌లో ఎందుకు కలిశారని నిలదీశారు. హైడ్రా విషయంలో హైకోర్టు హెచ్చరించినా సీఎం రేవంత్ రెడ్డి ఆర్డినెన్స్ తెచ్చారన్నారు. బీజేపీ గవర్నర్ హైడ్రా ఆర్డినెన్స్‌కు ఆమోదం తెలిపారని అన్నారు. కేటీఆర్‌ను టార్గెట్ చేసి దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. కేటీఆర్, హరీష్ రావులపై దాడులు చేస్తామని మైనంపల్లి అంటున్నారన్నారు. మూసీ సుందరీకరణపై పాలసీ డాక్యుమెంట్ ఉందా అని ప్రశ్నించారు. మూసీ సుందరీకరణపై పరివాహక ఎమ్మెల్యేలతో మీటింగ్ ఎందుకు పెట్టలేదని అడిగారు. జీహెచ్‌ఎంసీకి సంభంధం లేకుండా రేవంత్ రెడ్డి హైడ్రాను పెట్టుకున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి నష్టం చేస్తున్నారంటూ దాసోజు శ్రవణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు

# తిరుమల శ్రీవారు అభిషేక ప్రియుడు

- బ్రహ్మోత్సవాల్లో నిత్యం అభిషేకాలు, అలంకరణలు
- పూదండలతో అలంకరణల్లో శ్రీవారిది ప్రత్యేక స్థానం



**తిరుమల, అక్టోబర్ 3 :** తిరుమల శ్రీవారు అభిషేక ప్రియుడే కాదు అలంకార ప్రియుడు కూడా. బ్రహ్మోత్సవాల్లో నిత్యం అభిషేకాలు, నైవేద్యాలు, అలంకరణలు ప్రత్యేకతను కలిగి ఉంటాయి. కోట్లాది మంది భక్తుల ఇలవేల్పు శ్రీ వెంకటేశ్వరుని అలంకారం భక్తుల్ని మంత్ర ముగ్ధుల్ని చేస్తోంది. వజ్ర వైఢూర్యాలు బంగారు ఆభరణాలు ధరించి భక్తులకు దర్శనం ఇచ్చి అలంకార ప్రియుడి సేవలో అనునిత్యం తరిస్తున్న పూదండలది ప్రత్యేక స్థానం. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వస్వామి పుష్పాలంకార ప్రియుడుగా భక్తులను కనువిందు చేస్తాడు. శ్రీనివాసునికి చేసే అనేక సేవలలో పుష్పకైంకర్యం అత్యంత ప్రియమైనదిగా నిలిచింది. పవిత్రమైన కార్యమని తిరువాయ్ మొళి అనే ప్రాచీన తమిళ గ్రంథంలోనూ ఈ విషయం ఉంది. స్వామివారి ఆపాదమస్తకం వివిధ రకాల సుగంధ భరిత కుసుమాలతో అలంకరించే అర్చకులు ఎన్నో పుష్పహారాలను దేవదేవునికి సమర్పిస్తారు. శ్రీనివాసునికి చేసే అనేక సేవలలో పుష్పకైంకర్యం అత్యంత ప్రియమైనదిగా నిలిచింది. పవిత్రమైన కార్యమని తిరువాయ్ మొళి అనే ప్రాచీన తమిళ గ్రంథంలోనూ ఈ విషయం ఉంది. స్వామివారి ఆపాదమస్తకం వివిధ రకాల సుగంధ భరిత కుసుమాలతో అలంకరించే అర్చకులు ఎన్నో పుష్పహారాలను దేవదేవునికి సమర్పిస్తారు. శ్రీనివాసునికి చేసే అనేక సేవలలో పుష్పకైంకర్యం అత్యంత ప్రియమైనదిగా నిలిచింది. పవిత్రమైన కార్యమని తిరువాయ్ మొళి అనే ప్రాచీన తమిళ గ్రంథంలోనూ ఈ విషయం ఉంది. స్వామివారి ఆపాదమస్తకం వివిధ రకాల సుగంధ భరిత కుసుమాలతో అలంకరించే అర్చకులు ఎన్నో పుష్పహారాలను దేవదేవునికి సమర్పిస్తారు. కిరీటం మీద నుంచి రెండు భుజాలమీది వరకు అలంకరించే ఒకే ఒక దండను శిఖామణి. ఇది ఎనిమిది మూరల దండ. శ్రీవారి భుజాల నుండి ఇరువైపులా పాదాల వరకు వేలాడుతూ ఉండే సాల గ్రామాల మాలలకు ఆనుకొని వేలాడదీస్తూ అలంకరింపబడే పొడవైన పూలమాలలు. ఇవి రెండుమాలలు కాగా ఒక్కొక్కటి సుమారు 4 మూరలు ఉంటాయి. శ్రీవారి భుజాల నుండి ఇరువైపులా పాదాల వరకు వేలాడుతూ ఉండే సాల గ్రామాల మాలలకు ఆనుకొని వేలాడదీస్తూ అలంకరింపబడే పొడవైన పూలమాలలు. ఇవి రెండుమాలలు కాగా ఒక్కొక్కటి సుమారు 4 మూరలు ఉంటాయి. శ్రీవారి మెడలో రెండు పొరలుగా రెండు భజాలపై అలంకరింపబడే దండ కంఠసరి. ఇది ఒకటి మూడున్నర మూరలు ఉంటోంది.శ్రీవారి వక్షఃస్థలంలో ఉన్న శ్రీదేవి భూదేవీ లకు అలంకరించే రెండు పూలదండల్లో ఒక్కొక్కటి ఒకటిన్నర మూర ఉంటుంది. శ్రీవారి వక్షఃస్థలంలో ఉన్న శ్రీదేవి భూదేవీ లకు అలంకరించే రెండు పూలదండల్లో ఒక్కొక్కటి ఒకటిన్నర మూర ఉంటుంది. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బొడ్డున వున్న నందక ఖడ్గానికి అలంకరించే దండ ఇది. ఈ పూదండ రెండు మూరలుగా ఉంటుంది. రెండు మోచేతుల కింద, నడుము నుండి మోకాళ్ళపై హారాలుగా, మోకాళ్ళ నుండి పాదాల వరకు వ్రేలాడదీసే మూడు దండలే తావళములు. ఇందులో ఒకటి మూడు మూరలు, మరొకటి మూడున్నర మూరలు, ఇంకొకటి నాలుగు మూరలు ఉంటుంది. శ్రీవారి పాదాలపై చుట్టూ అలంకరించే రెండు దండలే తిరువడి దండలు. ఒక్కొక్కటి ఒక్క మూర ఉండగా ప్రతి గురువారం జరిగే పూలంగి సేవలో మాత్రమే స్వామివారి మూలమూర్తి కి ఆభరణాలన్నీ తీసివేసి ఈ మాలలతో పాటు నిలువెల్ల స్వామి వారిని విశేషంగా పూలమాలలతో అలంకరిస్తారు. ఇవిగాక శ్రీవారి ఆనంద నిలయంలోని వివిధ ఉత్సవమూర్తులకు కూడా ఎన్నో పూలమాలలు టిటిడి సిద్ధం చేస్తుండగా అర్చక స్వాములు అలంకరిస్తారు. ఉత్సవమూర్తులకు నిత్యమూ అలంకరించే పూలదండల్లో భోగ శ్రీనివాసమూర్తికి ఒక దండ, కొలువు శ్రీనివాసమూర్తికి ఒక దండ, శ్రీదేవి భూదేవి సహిత మలయ్యప్పస్వామికి మూడు దండలు అర్చకులు అలంకరిస్తారు. ఇక బంగారువాకిలి ద్వారపాలకులకు రెండు దండలు, గురడాళ్వారు కు ఒక దండ. వరదరాజస్వామి మరొక దండ, వకుళమాలిక ఒక దండ, భగవద్రామానుజులుమూలమూర్తి, ఉత్సవమూర్తికి రెండు దండలు. యోగనరసింహస్వామికి ఒక దండ. విష్వక్సేనులవారికి ఒక దండ. పోటు తాయారుకు ఒక దండ, బేడి ఆంజనేయస్వామికి మరో పూల దండ, శ్రీ వరాహస్వామి ఆలయానికి మూడు దండలను టిటిడి సమకూర్చుతోంది. ఇక కోనేటిగట్టు ఆంజనేయస్వామికి ప్రతి ఆదివారం మాత్రమే పూల దండ అలంకరిస్తోంది టిటిడి. ఇంకా శ్రీవారి నిత్యకల్యాణోత్సవం, వసంతోత్సవం, ఊరేగింపులు, ఉత్సవాలకు గాను ప్రత్యేకంగా పూలమాలలు కూడ ఈ పూల అరలో కూర్చ బడుతున్న అర్చకులు వెంకన్నను అలంకార ప్రియుడిగా భక్తులకు దర్శనం కల్పిస్తున్నారు. మాలలకు గానూ తిరుమల క్షేత్రంలో తులసి, చామంతులు, గన్నేరులు, సన్న జాజులు, మొల్లలు, మొగిలి, కమలం, కలువ, రోజాలు, గులాబీలు, సంపెంగలు, సుగంధాలు, మామిడాకులు, తమలపాకులు, పచ్చి పసుపు చెట్లు, కనకాంబరం, మరువం, మాచీ పత్రం, దవనం, బిలువం ఇలా రంగురంగులతో సుగంధ పరిమళాలును వెదజల్లే ఎన్నో పుష్ప జాతులను, పత్రాలను శ్రీవారి పుష్ప కైంకర్యంలో వినియోగిస్తున్నారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం రెండు పూటలా శ్రీవారికి జరిగే పుష్ప కైంకర్యం తోమాల సేవకు గాను పుష్ప అర నుండి సిద్ధం చేయబడిన పూల మాలలను, జియ్యంగార్లు తలపై పెట్టుకొని బాజా భజంత్రీలతో ఛత్ర చామర మర్యాదలతో వేదమంత్రోచ్చారణలతో ఊరేగింపుగా బయలుదేరి ధ్వజస్థంభానికి ప్రదక్షిణంగా వచ్చి విమాన ప్రదక్షిణం చేస్తూ శ్రీవారి సన్నిధిలో సమర్పించడం జరుగుతుంది. ఇలా తిరుమల క్షేత్రంలో శ్రీవారికి నిత్యం సమర్పించే పూలదండలు వెదజల్లే సువాసనలు, అలంకరణలు భక్తుల్ని మైమరిపిస్తున్నాయి.



# దలాల్ స్ట్రీట్‌లో యుద్ధ భయాలు

- మార్కెట్‌ను కుదిపేసిన ఘర్షణ వాతావరణం
- ఆవిరైన దాదాపు రూ.11 లక్షల కోట్లు

**ముంబయి, అక్టోబర్ 3 :** దలాల్ స్ట్రీట్‌లో యుద్ధ భయాలు అలముకొన్నాయి. ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య మదురుతున్న ఘర్షణ వాతావరణం మార్కెట్‌ను కుదిపేసింది. దీంతో సూచీలు కకావికలమయ్యాయి. దీనికి ఎఫ్‌అండ్‌ఓ ట్రేడింగ్‌పై సెబీ తీసుకున్న కఠిన నిర్ణయాలూ తోడయ్యాయి. ముఖ్యంగా రిలయన్స్, హెచ్‌డీఎఫ్‌సీ షేర్లలో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి. దీంతో సెన్సెక్స్ 1750కి పైగా పాయింట్లు నష్టపోగా.. నిఫ్టీ 25,250 స్థాయికి చేరింది. మదుపర్ల సంపద దాదాపు రూ.11 లక్షల కోట్లు ఆవిరైంది. మదుపర్ల సంపదగా భావించే బీఎఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ. 464.3లక్షల కోట్లకు చేరింది. అంతర్జాతీయ మార్కెట్‌ల నుంచి ప్రతికూల సంకేతాలతో ఆరంభంలోనే సూచీలు భారీ నష్టాలు చవిచూశాయి. ఉదయం 83,002.09 వద్ద నష్టాల్లో ప్రారంభమైన (క్రితం ముగింపు 84,266) సెన్సెక్స్ రోజంతా పడుతూనే ఉంది. ఇంట్రాడేలో 82,434.02 వద్ద కనిష్టాన్ని తాకిన సూచీ చివరికి 1769.19 పాయింట్ల నష్టంతో 82,497.10 వద్ద ముగిసింది. నిఫ్టీ 546.80 పాయింట్ల నష్టంతో 25,250.10 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.97 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో జేఎస్‌డబ్ల్యూ స్టీల్ (1.18 శాతం) మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టపోవడం గమనార్హం. ఎల్‌అం డ్‌టీ, యాక్సిస్ బ్యాంక్, టాటా మోటార్స్, రిలయన్స్, మారుతీ సుజుకీ షేర్లు ప్రధానంగా నష్టాలు చవి చూశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ మళ్లీ 75.27 డాలర్ల స్థాయికి చేరింది. బంగారం ఔన్సు 2665.10 డాలర్ల వద్ద కొనసాగుతోంది. పశ్చిమాసి యాలోని ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు ఎటువైపు దారితీస్తాయోనన్న ఆందోళనలు మదుపర్లలో నెలకొన్నాయి. పశ్చిమాసియాలో నెలకొన్న భయాల నేపథ్యంలో ముడి చమురు ధరలు పెరగడం మరో కారణం. ఇన్నాళ్లు 70-71 డాలర్ల వద్ద కొనసాగిన బ్యారెల్ ముడి చమురు ధర 75 డాలర్ల వద్ద ట్రేడవు తోంది. ఎఫ్ అండ్ ఓ ట్రేడింగ్‌కు సంబంధించి నిబంధన లను ఇటీవల సెబీ కఠినతరం చేయడం కూడా మార్కెట్ నష్టాలకు మరో కారణం. ఇటీవల చైనా ప్రభుత్వం ప్రకటించిన ఉద్దీపన చర్యలతో ఆ దేశానికి చెందిన స్టాక్స్ రాణిస్తున్నాయి. దీంతో భారత్ నుంచి పెట్టుబడులు తరలిపోతున్నా యన్న ఆందోళనలూ మరో కారణంగా భావిస్తున్నారు.

# కూల్చివేతలకు అధికారులు తాత్కాలిక బ్రేక్

**ఇళ్లు ఖాళీ చేయక పోవడంతో నిర్ణయం**

**హైదరాబాద్, అక్టోబర్ 3 :** మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌లో భాగంగా మూసీ పరివాహక ప్రాంతాల్లో ఆక్రమణల తొలగింపుకు బ్రేక్ పడింది. శంకర్ నగర్, మూసానగర్‌లో స్థానికులు ఇళ్ళు ఖాళీ చేయక పోవడంతో అధికారులు కూల్చివేతలను నిలిపివేశారు. ఈ కూల్చివేతలకు రెవెన్యూ అధికారులు తాత్కాలిక బ్రేక్ ఇచ్చారు. ఓల్డ్ మలక్‌పేట్, శంకర్‌నగర్‌లో 450 ఇళ్లను అధికారులు గుర్తించారు. ఇప్పటి వరకు 140 ఇళ్లు కూల్చివేసి బాధితులను చంచల్‌గూడలో ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్లకు తరలించారు. ఖాళీ చేసిన ఇళ్లను ఇప్పటి వరకు అధికారులు కూల్చివేశారు. అయితే కొంతమంది బాధితులు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు కేటాయించినప్పటికీ ఖాళీ చేయని పరిస్థితి. హైదరాబాద్ శివారులో డబుల్ బెడ్‌రూంలు కేటాయించారని.. ఒక్కో ఇంట్లో 16 మంది ఉన్న వారికి డబుల్ బెడ్ రూంలు ఏం సరిపోతాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారంతా ఇళ్లు ఖాళీ చేయని నేపథ్యంలో అధికారులు కూల్చివేతలకు కాస్త బ్రేక్ ఇచ్చారు. అయితే బాధితులకు డబుల్ బెడ్ రూమ్‌తో పాటు 25 వేల సహాయాన్ని ప్రభుత్వం అందజేస్తున్న విషయం తెలిసిందే. ఆపరేషన్ మూసీలో భాగంగా రెండు రోజుల క్రితమే మూసీ పరివాహక ప్రాంతాల్లో ఇళ్లను కూల్చివేసే పనులను ప్రారంభించారు రెవెన్యూ అధికారులు. ఇళ్ళు ఖాళీ చేసిన వాటిని అధికారులు కూల్చివేస్తున్నారు. ఎలాంటి అవాంతరాలు జరుగకుండా భారీ బందోబస్తు నడుమ ఇళ్లను కూల్చివేశారు. మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌ను తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌ను వరదల నుంచి రక్షించేందుకు, ఆక్రమణకు గురైన మూసీ నది పరివాహక ప్రాంతాలను పునరుద్ధరించి, కాలుష్య కోరల నుంచి మూసీని కాపాడేందుకు ప్రభుత్వం మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టింది.అధికారులు ముందుగా మూసీ నది ఎఫ్‌టీఎల్ పరిధిని సర్వే చేశారు. అందులో దాదాపు 16 వేల నివాసాలు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నట్లు తేలింది. ఇందులో పేద, మధ్యతరగతి వారు నివసిస్తున్నారు. దీంతో ప్రభుత్వం.. మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌లో భాగంగా ఎఫ్‌టీఎల్ పరిధిలో నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న పేదలకు ఉచితంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించింది. అందుకోసం ఇప్పటికే జీఓ కూడా జారీ చేసింది. అయితే డబుల్ బెడ్రూమ్‌లు ఎవరికి ఇవ్వాలనే దానిపై తాజాగా రెవెన్యూ అధికారులు సర్వే చేసి.. గుర్తించి ఇళ్లపై రాశారు. అయితే పలు ప్రాంతాల్లో మార్క్ సర్వే చేసిన అధికారులు స్థానికులు అడ్డుకున్నారు. అధికారులపై తిరగబడ్డారు. దీంతో పలు ప్రాంతాల్లో ఉద్రిక్త వాతావరణ నెలకొంది. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికీ పలువురు స్థానికులు ఆందోళనకు దిగారు. మూసీ రివర్ బెడ్‌లో ఉన్న ఇళ్లు, వాటి యాజమానుల వివరాలు నమోదు చేసేందుకు వచ్చిన అధికారులను పలు ప్రాంతాల్లో నివాసితులు అడ్డుకున్నారు.

# ఓటర్ల తుది జాబితా విడుదల

**స్థానిక పోరుకు ఎన్నికల కమిషన్ సంసిద్ధత**

**హైదరాబాద్, అక్టోబర్ 3 :** పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల తుది జాబితాను ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. రాష్ట్రంలోని 33 జిల్లాల పరిధిలో 12,867 పంచాయతీల్లో 1,67,33,584 మంది ఓటర్లున్నట్టు తెలిపింది. ఇందులో 82,04,518 పురుషులు, 85,28,573 మహిళలు, 493 ఇతరులు ఉన్నారని పేర్కొంది. గ్రామీణ ప్రాంతాల్లో పురుషుల కన్నా మహిళలే అత్యధికంగా ఉన్నట్టు ఈసీ గణాంకాలు చెబుతున్నాయి. ఇదిలా ఉండగా.. రాష్ట్ర ప్రభుత్వం వార్డులు, పంచాయతీల రిజర్వేషన్ అంశంపై నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నది. రిజర్వేషన్ల పక్రియ కొలిక్కి వస్తేనే ఎన్నికల నిర్వహణకు అడుగులు ముందుకు పడే అవకాశం ఉంది. కులగణన పూర్తి చేసిన తరువాతే రిజర్వేషన్లు ప్రకటించి ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. దీంతో కులగణన పూర్తయి, రిజర్వేషన్లు ఖరారయ్యాకే ఎన్నికలు జరగనున్నాయి.

# క్రీడారంగానికి ప్రత్యేక ప్రోత్సాహం

## క్రీడా వర్సిటీతో అందరికీ శిక్షణ ఇప్పిస్తాం

## గడచిన పదేళ్లలో క్రీడారంగాన్ని విస్మరించారు

## యువతను సన్మార్గంలో నడిపేందుకు క్రీడలకు ప్రోత్సాహం

## సిఎం కప్ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,అక్టోబర్ 3 :
ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత బిఆర్ఎస్ ప్రభుత్వం క్రీడలను నిర్లక్ష్యం చేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. సీఎం కప్ క్రీడా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ. రాబోయే రోజుల్లో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీతో పాటు అకాడమీని ప్రారంభించి క్రీడాకారులందరికీ శిక్షణ ఇస్తామని తెలిపారు. చదువే కాదు.. క్రీడల్లో రాణించినా మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. మతాలకు అతీతంగా దేశ ప్రతిష్ఠను పెంచేది క్రీడాకారులేనని సీఎం అన్నారు. ఏళ్ల క్రితం హైదరాబాద్‌లో ఏషియన్ గేమ్స్ సహా ఇతర క్రీడలు నిర్వహించారు. అప్పుడు హైదరాబాద్ దేశానికి ఆదర్శంగా నిలిచింది. కానీ, తెలంగాణ వచ్చిన తర్వాత క్రీడలను నిర్లక్ష్యం చేశారు. యువత డ్రగ్స్, గంజాయికి అలవాటు పడుతుంటే ఎంతో బాధపడ్డాం. కానీ, ప్రస్తుతం క్రీడలకు హైదరాబాద్ హబ్‌లా మారేలా కృషి చేస్తున్నాం. బాక్సింగ్‌లో రాణిస్తున్న నిఖత్ జరీన్‌కు డీఎస్పీ ఉద్యోగం ఇచ్చాం. క్రికెటర్ సిరాజ్‌కు ఉద్యోగం ఇచ్చి.. ఆర్థికంగా ఆదుకునే ప్రయత్నం చేశాం. గతంలో రాష్ట్రానికి, దేశానికి పేరు తెచ్చిన క్రీడాకారుల కుటుంబాలను ఆదుకుంటాం. అండర్–17 క్రికెట్ టీమ్‌ను తెలంగాణ ప్రభుత్వం దత్తత తీసుకుంది. ఒలింపిక్స్‌లో భారత్ పరిస్థితిని యువత ఆలోచించాలి. అందుకే తెలంగాణలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. కులం, మతంతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ కలిసే చోటు క్రీడా మైదానాలు మాత్రమే అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 25 ఏళ్ల కింద క్రీడల్లో హైదరాబాద్ దేశానికే ఆదర్శంగా నిలిచింది.. కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం క్రీడలను నిర్లక్ష్యం చేసిందని సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. గత ప్రభుత్వ హయాంలో క్రీడకారులను నిర్లక్ష్యం చేస్తే.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక క్రీడల్లో రాణించిన వారికి ఉద్యోగాలు, ప్రోత్సాహకాలు ఇచ్చి గౌరవించామన్నారు. ఇదే ఎల్బీ స్టేడియంలో వేలాది మంది అభిమానుల మధ్య నేను ప్రమాణస్వీకారం చేశాను. నాపై అప్పుడు ఎలాంటి అభిమానం చుపించారో.. ఇప్పుడు అదే అభిమానం చూపించడం సంతోషంగా ఉంది. భవిష్యత్‌లో తెలంగాణ ని స్పోర్ట్స్ హబ్‌గా మారుస్తాం. గతంలో జాతీయ, అంతర్జాతీయ పోటీలు జరిగేవి.. కానీ తెలంగాణ ఏర్పడ్డాక గత పదేళ్లలో క్రీడావ్యవస్థ దిగజారిపోయింది. చిన్నారులు మత్తు ముందుకు బానిసలు అవుతున్నారు. టాలెంట్ ఉన్నవాళ్లు ప్రతి గ్రామంలో ఉన్నారు.. వాళ్ళకి సరైన ప్రోత్సహం మేము అందిస్తాం. హైదరాబాద్ ఫుట్ బాల్‌కి తిరిగి పూర్వ వైభం తీసుకొస్తాం. అండర్ –17 నేషనల్ ఫుట్ బాల్ టీమ్‌ని రాష్ట్ర ప్రభుత్వం దత్తత తీసుకుంటుంది..
వాళ్ళని అంతర్జాతీయ ప్లేయర్లుగా తీర్చిదిద్దుతాం. తెలంగాణలో త్వరలోనే యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని నిర్మించబోతున్నాం. కులమతాలకు అతీతంగా ఉండేవే క్రీడలు, క్రీడామైదానాలు. అందుకె పాడైపోయిన స్టేడియాలను సరికొత్తగా రేనోవేషన్ చేస్తున్నాం. త్వరలోనే ఎల్బీ స్టేడియాన్ని రేనోవేషన్ చేస్తాం. యువత మత్తు జోలికి పోకుండా.. క్రీడల్లోకి రావాలని కోరుతున్నా అని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా తన వ్యక్తిగత అనుభవాలను ప్లేయర్లతో పంచుకున్న సీఎం రేవంత్ రెడ్డి.. కష్టపడితే ఏదైనా సాధించొచ్చని ఆటగాళ్లకు సూచించారు. ఇందుకు తాను, ప్రధాని మోడీనే నిదర్శమని వ్యాఖ్యానించారు.

# దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

## బాలాత్రిపుర సుందరిగా దర్శనమిచ్చిన దుర్గమ్మ

## అమ్మవారి ఆలయాల్లో నవరాత్రి శోభ

విజయవాడ,అక్టోబర్ 3 :
తెలుగు రాష్ట్రాల్లో దేవీ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా మొదలయ్యాయి. ప్రధాన ఆలయాల్లో శరన్నవరాత్రి వేడుకలు సాగుతున్నాయి. ఈ నెల 3 నుంచి 11వ తేదీ వరకు నిర్వహించే ఉత్సవాల్లో అమ్మవారు రోజుకో రూపంలో దర్శనం ఇవ్వనున్నారు. విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో దేవీనవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఏపీలోని పలు అమ్మవారి ఆలయాల్లో నవరాత్రి ఉత్సవాల సందడి నెలకొంది. తొమ్మిది రోజుల పాటు నవరాత్రి ఉత్సవాలు జరుగనున్నాయి. రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల్లో ఇప్పటికే శరన్నవరాత్రి ఉత్సవాలు మొదలయ్యాయి. తెల్లవారుజాము నుంచే అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అలంకరించారు. వివిధ నైవేద్యాలను సమర్పించారు. భక్తులు కూడా తెల్లవారుజాము నుంచే ఆలయాలకు క్యూ కట్టారు. ఉత్సవాల్లో భాగంగా రోజుకొక రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. తొమ్మిది రోజుల పాటు వివిధ రూపాలలో భక్తులకు దర్శనమిస్తుంటారు అమ్మవారు. నేటి నుంచి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమవగా.. చివరి రోజు దుర్గాష్టమితో శరన్నవరాత్రి ఉత్సవాలు ముగియనున్నాయి. ఈరోజు ఒక్కో ఆలయంలో ఒక్కో రూపంలో ఆ దుర్గమ్మ భక్తులకు దర్శనమిస్తారు. తొలిరోజు విజయవాడలో శ్రీ బాలా త్రిపుర సుందరి దేవిగా అమ్మవారు దర్శనమిస్తున్నారు. ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.
మొదటి రోజు అమ్మవారికి స్నాపనాభిషేకం అనంతరం 9 గంటలకు దర్శన భాగ్యం కల్పించారు. తొలిరోజు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవిగా దర్శనమిస్తున్న అమ్మవారిని చూసేందుకు తెల్లవారుజామున నాలుగు గంటల నుంచే వినాయకుని గుడి వద్ద నుంచి క్యూ లైన్‌లో భక్తులు వేచి ఉన్నారు. శ్రీశైలం శ్రీ భ్రమరాంభికా మల్లికార్జున స్వామి దేవాలయంలో దసరా దేవిశరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా మొదలయ్యాయి. శ్రీస్వామి, అమ్మవారి యాగశాల ప్రవేశంతో ప్రత్యేక పూజలు చేసి దసరా ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు అర్చకులు. దసరా మహోత్సవాలను ఆలయ అర్చకులు, ఈవో పెద్దిరాజు దంపతులు ప్రారంభించారు. ఈరోజు సాయంత్రం శైలపుత్రిగా భ్రమరాంబికాదేవి భక్తులకు దర్శనమివనున్నారు. బృంగివాహనంపై కన్నులపండువగా శ్రీస్వామి అమ్మవార్లు గ్రామోత్సవం జరుగనుంది. ఏలూరు జిల్లాలో ఈరోజు నుంచి ఈ నెల 12 వరకు ద్వారకాతిరుమల కుంకుళ్లమ్మ ఆలయంలో దసరా శర్నవరాత్రి ఉత్సవాలు జరుగనున్నాయి. ఉత్సవాలలో రోజుకోక అలంకరణలో భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కలుగనుంది. ఈరోజు శ్రీ బాలాత్రిపుర సుందరీ దేవి అలంకరణలో భక్తులకు కుంకుళ్లమ్మ దర్శనమిస్తున్నారు. ఆ దేవదేవి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈరోజు శ్రీ సువర్ణ రజిత కవచ అలంకారణలో భక్తులకు శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారు దర్శనమిస్తున్నారు. అమ్మవారి దర్శనం కోసం ఆలయానికి భక్తులు పోటెత్తారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కృష్ణా జిల్లా మచిలీపట్నంలో కలకత్తా కాళీమాతగా కొలవబడుతున్న ఈడేపల్లిలోని శ్రీ శక్తి అమ్మవారి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారికి విశేష పూజలు నిర్వహించిన అనంతరం శక్తి పటాల ప్రదర్శనలు ప్రారంభమయ్యాయి. కలకత్తాలో మాదిరి దసరా తొమ్మిది రోజులు ఇక్కడ కూడా శక్తి పటాలు కట్టడం అనవాయితీగా వస్తోంది.
అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా శరన్నవరాత్రులు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ పాలకవర్గం అన్ని ఏర్పాట్లు చేసింది. కాకినాడలోని అన్నవరం దేవస్థానంలో శరన్నవరాత్రులు వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. దేవస్థానంలో వెలసిన వనదుర్గ, కనకదుర్గ అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మొదటి రోజు బాలా త్రిపుర సుందరి దేవి అవుతారంతో భక్తులకు అమ్మవార్లు దర్శనమిస్తున్నారు. ఉత్సవాల నేపథ్యంలో ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అమ్మవార్ల దర్శనం కోసం భక్తులు బారులు తీరారు.

# సనాతన ధర్మం గురించి మాట్లాడితే అవహేళనా

## ప్రాయశ్చిత్త దీక్ష చేపడితే కూడా అవహేళన చేస్తారా

## తిరుమల అపచారం గురించి మాట్లాడితే పట్టించుకోరా

## సరిద్దమని చెప్పినా వినకపోవడంతోనే 11 సీట్లకు పరిమితం

## సనాతన ధర్మాన్ని మట్టిలో కలిపేస్తామన్న వారితోనే నా గొడవ

## హిందూమతానికి అన్యాయం గురించి మాట్లాడకుండా ఉండలేను

## సనాతన ధర్మం కోసం ఎంతటి త్యాగానికైనా సిద్దమే

## హిందువులు అంతా ఐక్యం కావాల్సిన సమయమిది

## తిరుపతి వారాహి సభలో పవన్ కళ్యాణ్ అవేశపూరిత ప్రసంగం



తిరుపతి,అక్టోబర్ 3 : సనాతన ధర్మాన్ని మట్టిలో కలిపేస్తామన్న వారితో గొడవ పెట్టుకోవడానికే తిరుపతికి వచ్చానని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. సనాతన ధర్మాన్ని అవహేళన చేయడం సూడో సెక్యులరిస్టులకు అలవాటయ్యిందని అన్నారు. తాను హిందువునే అయినా ఇతర మతాలను గౌరవిస్తానిన అన్నారు. ఇతర మతాలను గౌరవించేది సనాతన ధర్మమని వివరించారు. తిరుపతిలో ఏర్పాటు చేసిన వారాహి సభలో ఆయన మాట్లాడారు. ఏడుకొండల వారికి అపచారం జరిగితే మాట్లాడకుండా ఎలా ఉంటాం. అన్నీ ఓట్ల కోసమే చేస్తామా? ఓట్ల కోసమే మాట్లాడతామా? నా జీవితంలో ఇలా మాట్లాడే రోజు వస్తుందని ఊహించలేదు. నాకు అన్యాయం జరిగితే బయటకు రాలేదు. తిరుమలలో అపచారం జరుగుతోంది.. సరిదిద్దండి అని గతంలో చెప్పా. పట్టించు కోలేదు. అందుకే 11 సీట్లకే పరిమితమయ్యారు. ధర్మాన్ని మనం రక్షిస్తే ధర్మం మనల్ని రక్షిస్తుంది. కలియుగంలో ధర్మానికి ప్రతిరూపం వేంకటేశ్వరస్వామి అని అన్నారు. ఇతర మతాలను చూసి నేర్చుకోవాలి. సనాతన ధర్మానికి కొన్ని దశాబ్దాలుగా అవమానం జరుగుతూనే ఉంది. మనం గౌరవం ఇవ్వడంలేదు. సనాతన ధర్మాన్ని మట్టిలో కలిపేస్తామన్న వారితో గొడవ పెట్టుకోవడానికే వచ్చా. డిప్యూటీ సీఎంగా, జనసేన అధినేతగా ఇక్కడికి రాలేదు. హిందువుగా.. భారతీయుడిగా ఇక్కడికి వచ్చా. భిన్నత్వంలో ఏకత్వం చూపేది సనాతనధర్మం. తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందని ప్రాయశ్చిత్త దీక్ష చేపడితే అవహేళన చేశారు. తిరుమలకు వెళ్తే నా కుమార్తెతో డిక్లరేషన్ ఇప్పించా. నేను సనాతన ధర్మాన్ని పాటిస్తే అవహేళన చేసి మాట్లాడుతున్నారు. సనాతన ధర్మం కోసం ఏదైనా వదులుకుంటా అని పవన్ కల్యాణ్ అన్నారు. దేశంలో హిందూ దేవుళ్లకు వ్యతిరేకంగా చాలా దాడులు జరిగాయి. రాముడిని తిడితే నోరెత్తకూడదు.. మనది లౌకికవాద దేశం అంటారు. ఇతర మతాల్లో వాళ్ల దేవుడిని తిడితే వదిలేస్తారా? లౌకికవాదం పేరుతో హిందువుల నోరు నొక్కేస్తున్నారు. హిందువులకు అన్యాయం జరిగితే మాట్లాడే హక్కు లేదు? సనాతన ధర్మాన్ని సూడో సెక్యులరిస్టులు విమర్శిస్తున్నారు. సనాతన ధర్మం, హిందూ దేవుళ్లను విమర్శించే వారు ఎక్కువయ్యారు. ఇస్లాం దేశాల మాటలు సూడో సెక్యులరిస్టులకు వినపడవు. బంగ్లాదేశ్.. ఇస్లాం రాజ్యంగా ప్రకటించుకున్నా ఎవరూ మాట్లాడరు. సనాతన ధర్మాన్ని అంతం చేయాలని కొంతమంది అనుకుంటున్నారు. మనం పళ్ల బిగువున బాధను భరించాలా? మన సమాజంలో ఐక్యత లేకపోవడమే దీనికి కారణం. మన మతం గురించి మాట్లాడుకోవాలంటేనే భయపడే పరిస్థితికి వచ్చాం. ధైర్యం, వీరత్వమే సమాజ వికాసానికి మూలం. హిందూ సమాజాన్ని కులాలు, ప్రాంతాల వారీగా విభజించారు. హిందువులంతా ఏకమయ్యే సమయం వచ్చింది. సనాతన దర్మానికి రంగు, వివక్ష లేదు.. ఇదంతా మెకాలే తీసుకువచ్చిన వివక్ష. సనాతన ధర్మానికి హాని తలపెట్టేవారు జాగ్రత్తగా ఉండాలి.
ఈ సారి ఎన్నికలు వస్తే వారిని 11 నుంచి ఒక సీటుకు పరిమితం చేద్దాం. తిరుమల ప్రసాదాల్లో నిబంధనల ఉల్లంఘనపైనే మా ఆవేదన. గత ప్రభుత్వంలో తితిదే బోర్డు తీసుకున్న నిర్ణయాలను ప్రశ్నిస్తున్నాం. జగన్ హయాంలో ఉన్న తితిదే బోర్డు వైఖరిపైనే మా ఆరోపణలు. వైవీ సుబ్బారెడ్డి హయాంలో రూ.10వేలు తీసుకుని రూ.500లకు రశీదు ఇచ్చేవారు. గత ప్రభుత్వం చేసిన దాంట్లో లడ్డూ ప్రసాదం కల్తీ అనేది చిన్న విషయం. గుమ్మడికాయల దొంగ అంటే మీరు భుజాలు తడుముకుంటున్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులను కూడా తిట్టే రకం మీరు. దర్యాప్తు చేయాలని కోరితే రాజకీయాలు చేస్తున్నామం టున్నారు. మీరు చేసిన పాపాలు ఏమిటో ఆ స్వామివారే చెబుతారు. స్వామివారి నిజరూప దర్శనం జరిగినప్పుడు తెలుస్తుంది. పాత ఈవో ధర్మారెడ్డి ఏమయ్యారు? ఎందుకు మాట్లాడరు? ఆచారాలు పాటించని వ్యక్తి తితిదే ఈవోగా ఎందుకు ఉన్నారు? సుబ్బారెడ్డి, కరుణాకర్‌రెడ్డి ఎందుకు స్పందించరు. జగన్‌పై 29 పెండింగ్ కేసులు ఉన్నాయి.. వాటిలో కొన్ని క్రిమినల్ కేసులు కూడా. ఆలయాలపై దాడులు చేసిన వారిపై మీరు తీసుకున్న చర్యలేంటి. ఐదేళ్లలో వైకాపా అనేక అన్యాయాలు చేసిందని పవన్ కల్యాణ్ విమర్శించారు. నన్ను అడుగడుగునా అవమానించారు, హేళన చేసినా పట్టించుకోలేదు. కానీ తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామిని అవహేళ చేస్తే చూస్తూ ఊరుకుంటామా అని పవన్ కళ్యాణ్ అన్నారు. ఇది సినిమాలకు, రాజకీయాలకు సమయం కాదన్నారు. సనాతన ధర్మాన్ని కాపాడుకుంటే, ఆ ధర్మమే అందర్నీ రక్షిస్తుందన్నారు. 'ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయింది. ప్రజలకు ఇచ్చిన హామీల అమలపై మా దృష్టి ఉంటుంది. రాష్ట్రంలో నెగ్గిన కూటమి ప్రభుత్వం కేంద్రానికి బాసటగా నిలిచింది. ఎన్నికల్లో కూటమి గెలిస్తే ఎలాంటి పగ, ప్రతీకారాలకు తావు ఉండదని చెప్పాం, అది చేసి చూపిస్తున్నాం అన్నారు. సనాతన ధర్మం అన్ని ధర్మాలను, మతాలను గౌరవిస్తున్నారు. అదే విధంగా ఇస్లాం, క్రైస్తవం, సిక్కిజం, బౌద్ధ, ఇతర మతాల నుంచి మంచిని నేర్చుకుని పాటించాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. అల్లా అంటే ముస్లింలు ఆగిపోతారు. కానీ హిందువులు గోవిందా అన్నా ఆగరు. ఇది దేవుడి సభ ఇక్కడ జేజేలు కొట్టడం, ఈలల వేయడం సరికాదు. తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామికి జరిగిన అవమానంపై ఓ భక్తుడిగా ప్రశ్నిస్తే అవహేళన చేస్తున్నారు. మన దేశంలో ఇతర మతాల వారు ఒక్కటిగా ఉంటారు. కానీ హిందువులలో అది కనిపించండం లేదు. భారతదేశం లౌకిక దేశం, లౌకిక రాజ్యం అంటారు. కానీ సనాతన ధర్మాన్ని కించపరిచి మాట్లాడుతూ లౌకిక వాదం అని ప్రసంగాలు చేస్తారు కొందరు. ఒక హిందువుగా సనాతన ధర్మాన్ని పాటిస్తాను. అదే సమయంలో ఇతర మతాల వారిని, మత పద్ధతులను గౌరవించడం నా కర్తవ్యం. రాముడి విగ్రహం తల నరికితే మౌనంగా రోదిస్తాం. కానీ ఎందుకు తిరగబడి ప్రశ్నించడం లేదో అర్థం కావడం లేదు. ఓ యువనేత సనాతన ధర్మాన్ని వైరస్ అంటాడు. అక్కడ రాముడ్ని చెప్పుతో కొట్టాలంటూ దారుణమైన కామెంట్లు చేస్తారు. వీటిపై చర్యలు తీసుకోవాలంటే మనమంతా ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు.

# చంద్రబాబు అబద్దాన్ని సృష్టిస్తారు

## దానిని బాగా మార్కెటింగ్ చేస్తారు

## అబద్దాల మార్కెట్‌లో నేను పోటీపడలేక పోయా

## తిరులమ లడ్డూ వ్యవహారమే ఇందుకు నిదర్శనం

## ఇప్పుడు దేవుడే మొట్టి కాయలు వేస్తున్నాడు

## పార్టీ నేతల సమావేశంలో వైకాపా అధినేత జగన్



అమరావతి,అక్టోబర్ 3 : చంద్రబాబు వేధింపులు మనల్ని ఏమీ చేయలేవని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఈ వేధింపులు, కేసులు మనకు తాత్కాలికం మాత్రమేనని తెలిపారు. ప్రతి ఒక్కరికీ పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. దేవుడు అన్ని విషయాలు చూస్తున్నాడు అనేందుకు తిరుమల లడ్డూ వివాదం ఒక ఉదాహరణగా పేర్కొన్నారు. లడ్డూ విషయంలో విష ప్రచారం చేశారని, వారి ఎల్లోమీడియాను అడ్డంపెట్టుకుని గోబెల్స్ ప్రచారాలు చేశారని మండిపడ్డారు. చంద్రబాబు ఒక అబద్దాన్ని సృష్టిస్తారని, ఆ అబద్దాన్ని మార్కెటింగ్ చేసి అమ్మేయగల సమర్థులని విమర్శలు గుప్పించారు. అయినా లడ్డూ వ్యవహారంలో గట్టిగా నిలబడి ప్రజలకు వాస్తవాలు వివరించగలిగామని తెలిపారు. చివరకు చంద్రబాబుకు దేవుడే మొట్టికాయలు వేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన జడ్పీటీసీలు, నాయకులతో వైఎస్ జగన్ గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్రంలో విచ్చలవిడిగా అవినీతి సాగుతోందని ధ్వజమెత్తారు. ప్రతి గ్రామంలో, నియోజకవర్గాల్లో జూదం, క్లబ్బులు నడుస్తున్నాయని మండిపడ్డారు. ఇసుక, మద్యంల్లో స్కాంలు నడుస్తున్నాయని, స్టాక్‌యార్డుల్లో పెట్టిన ఇసుక మాయం అయిపోయిందని విమర్శలు గుప్పించారు. మొత్తం స్టాకుయార్డుల్లో నిల్వలను లూటీ చేశారన్న ఆయన..
ఇప్పుడు ఇసుక ఎక్కడ దొరకడం లేదని తెలిపారు. వైఎస్సార్‌సీపీ పాలనలో ఇసుక ధర కన్నా ఇప్పుడు ధర చాలా ఎక్కువ ఉందన్నారు. ప.గో. జిల్లాకు చెందిన నాయకులే చెప్తున్నారు. వైయస్సార్‌సీపీ హయాంలో టన్నుకు రూ. 550లు అయితే, ఇప్పుడు రూ.1375కు అమ్ముతున్నారని చెప్తున్నారు. మన హయాంలో ప్రభుత్వానికి ఆదాయం వచ్చేది. ఇప్పుడు ఎవరి జేబుల్లోకి డబ్బు పోతోంది. అధికార పార్టీకి చెందిన నాయకులకే మద్యం షాపులు కట్టబెడుతున్నారు. ఈ షాపులనుంచి ఎమ్మెల్యేలకు వాటాలు, ఆపై వాళ్లకు వాటాలు. గ్రామ, గ్రామాన బెల్టు షాపులు వస్తున్నాయి.ఐదేళ్ల పరిపాలనా కాలంలో మనం చేసిన మంచి ఎక్కడికీ పోలేదు. ఆ మంచి ఇంకా బతికే ఉంది. జగన్ మంచే చేశాడు.. చెడు చేయలేదన్న మాటే ప్రతిచోటా వినిపిస్తోంది. గత ఎన్నికల్లో అబద్దాల కాంపిటీషన్‌లో చంద్రబాబుతో పోటీపడలేకపోయాం. చంద్రబాబు చెప్పినట్టుగా జగన్ చెప్పలేకపోయాడు. చంద్రబాబులా జగన్‌కూడా హామీలు ఇవ్వాలన్నట్టుగా చాలామంది ఎదురుచూశారు. కానీ, ఇవాళ పరిస్థితులను మీరంతా చూస్తూనే ఉన్నారు. చంద్రబాబు కనీసం బడ్జెట్‌కూడా ప్రవేశపెట్టలేని పరిస్థితి ఉంది. రాజకీయాల్లో వ్యక్తిత్వం, విశ్వసనీయత, విలువలు లేకపోతే ప్రజల్లో చులకన అవుతాం. మనం ఎప్పుడూ తలెత్తుకునేలా రాజకీయాలు చేశాం. ఇకపై కూడా తలెత్తుకునే రాజకీయాలు చేస్తాం. ప.గో.జిల్లా జడ్పీ ఛైర్మన్ పార్టీ మారినా, జడ్పీటీసీలు కలిసికట్టుగా నిలబడ్డారు. వారి పోరాట స్ఫూర్తికి అభినందనలు. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత మీరు చూపారు. జడ్పీటీసీలు అందరికీ కృతజ్ఞతలు. మీ వ్యక్తిత్వం చాలామందికి ఆదర్శనీయంగా నిలిచింది. ఎప్పుడూ చీకటి మాత్రమే ఉండదు, వెలుగు తప్పకుండా వస్తుంది. ప్రజల తరఫున పోరాటాలు చేయండి, ప్రజల పక్షాన నిలబడండి. ఇందులో వెనుకడుగు వేయాల్సిన అవసరం లేదని వైఎస్ జగన్ తెలిపారు. వైసీపీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గత రెండు రోజులుగా తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో పార్టీ శ్రేణులతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. బుధవారం పార్టీ అనుబంధ సంఘాల నాయకులతో సమావేశమైన జగన్.. గురువారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నాయకులతో సమావేశం నిర్వహించారు. రానున్న రోజుల్లో వివిధ జిల్లాలకు చెందిన పార్టీ ముఖ్య నాయకులతో వరుస సమావేశాలు నిర్వహించే అవకాశం లేకపోలేదు. పార్టీ శ్రేణులతో సమావేశం సందర్భంగా కేడర్‌లో ఉత్సాహం నింపేందుకు కూటమి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీని జగన్ లక్ష్యంగా చేసుకుంటున్నారు. అధికారంలోకి వచ్చి ఆరు నెలలు కాకముందే.. ప్రభుత్వం ప్రజలను మెప్పించడంతో విఫలమైందని ఆరోపిస్తున్నారు.

# హెచ్‌సిఎలో అక్రమాల కేసు

## అజారుద్దీన్‌కు ఇడి నోటీసులు

హైదరాబాద్ ,అక్టోబర్ 3 : హైదరాబాద్ క్రికెట్ అసిసోయేషన్‌కు అజరుద్దీన్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో అక్రమాలు జరిగాయని నమోదైన అవినీతి కేసుల్లో ఈడీ కూడా విచారణ చేపట్టింది. అక్రమ నగదు లావాదేవీలు జరిగాయని కేసు నమోదు చేసి మాజీ హెచ్‌సీఏ అధ్యక్షుడు అజహరుద్దీన్‌కు నోటీసులు జారీ చేసింది. అయితే ఈడీ ఎదుట హాజరయ్యేందుకు తనకు సమయం కావాలని అజరహద్దీన్ కోరినట్లుగా తెలుస్తోంది. ప్రస్తుతం అజారుద్దీన్ కాంగ్రెస్ పార్టీ నేతగా ఉన్నారు. ఆయన గత ఎన్నికల్లో జూబ్లిహిల్స్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలతో చాలా కాలంగాపాటు నిషేధానికి గురైన అజహరుద్దీన్ ..నిషేధ కాలం తర్వాత క్రికెట్ రాజకీయాల్లోకి వచ్చారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేన్ అధ్యక్షుడిగా గెలిచారు. అయితే ఆయన హయాంలో అనేక అవకతవకలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. 2019 నుంచి 2023 వరకు ఆయన అధ్యక్షుడిగా ఉన్నారు. ఈ సమయంలో జరిగిన అవకతవలపై అనేక ఆరోపణలువచ్చాయి. సభ్యుల మధ్య కూడా తీవ్ర విబేధాలు రావడంతో న్యాయస్థానం జస్టిస్ లావు నాగేశ్వరరావు కమిషన్ నియమించింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఉప్పల్ స్టేడియంలో వివిధ సామగ్రి కొనుగోళ్లలో కోట్ల రూపాయల గోల్ మాల్ జరిగిందని అజారుద్దీన్‌పై సంఘంలోనితోటి సభ్యులే ఆరోపణలుచేశారు. హెచ్‌సీఏలో కోట్ల రూపాయల నిధులు గోల్‌మాల్ చేశారని టెండర్ల పేరుతో థర్డ్ పార్టీకి నిధులు కట్టబెట్టారని అజారుద్దీన్‌పై కేసు కూడా నమోదు కావడంతో ఏసీబీ విచారణ చేస్తోంది. అగ్నిమాపక పరికరాలు, క్రికెట్ బంతులు, బకెట్ కుర్చీలు, జిమ్ సామాగ్రితో సహా అనేక పరికరాల కొనుగోలు వ్యవహారంలో అవకతవకలు జరిగినట్లు సాక్ష్యాలు వెల్లడి కావడంతో రాచకొండ పోలీసులు ఆయనపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఈ కేసుల్లోనే ఈడీ కూడా రంగంలోకి దిగింది. తెలంగాణ ఏసీబీ అధికారులు నమోదు చేసిన కేసుల్లో ఇరవై కోట్ల వరకూ అక్రమ లావాదేవీలు జరిగాయని గుర్తించింది. అయిత అజహరుద్దీన్ ఈడీ ఏదుటకు హాజరయ్యేందుకు తటపటాయి స్తున్నారు. కాంగ్రెస్ రాజకీయల్లో గతంలో యూపీ నుంచి ఓ సారి పోటీ చేసి ఎంపీగా గెలిచారు. తర్వాత రాజస్థాన్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. మరోసారి గెలవలేకపోయారు. ఎమ్మెల్యేగా పోటీ చేసినా విజయం దక్కలేదు.





# దేవర విజయోత్సవ వేడుక

## సక్సెస్ మీట్ పెట్టలేక పోయామన్న నాగవంశీ

ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన 'దేవర' మంచి విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. దీంతో ఈ సినిమా సక్సెస్ మీట్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ విషయంపై నిర్మాత నాగవంశీ పోస్ట్ పెట్టారు. ఈ ఈవెంట్‌ను భారీగా నిర్వహించాలని అనుకున్నప్పటికీ అనుమతులు లభించలేదని తెలిపారు. సక్సెస్ మీట్‌ను నిర్వహించలేకపోతున్నందుకు అభిమానులను క్షమాపణలు కోరారు. 'దేవర'ని ఈ స్థాయిలో ఆదరించినందుకు అందరికీ ధన్యవాదాలు. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకోవడంలో సహకరించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు. ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించలేకపోవడంతో విజయోత్సవ వేడుకనైనా ఘనంగా చేయాలని ఎన్టీఆర్ ఎంతో భావించారు. మేము ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికీ దసరా, దేవీ నవరాత్రి ఉత్సవాలు ఉన్న కారణంగా మా వేడుకకు రెండు తెలుగు రాష్ట్రాల్లో బహిరంగ వేదికలకు అనుమతులు పొందలేకపోయాం. ఈ పరిస్థితి మా నియంత్రణలో లేదు. ఈ ఈవెంట్‌ను నిర్వహించలేకపోతున్నందుకు అభిమానులను క్షమాపణలు కోరుతున్నాం. వేదిక అనుమతి కోసం మేము ఇంకా ప్రయత్నిస్తూనే ఉన్నాం. మీ ప్రేమతో ఎన్టీఆర్ మరింత ఎత్తుకు ఎదగాలని ఆశిస్తున్నానని పోస్ట్ పెట్టారు. ప్రీ సేల్ బుకింగ్స్‌లోనే హవా కొనసాగించిన 'దేవర'.. విడుదలయ్యాక కూడా మంచి కలెక్షన్లు సొంతం చేసుకుంటోంది. ఇప్పటివరకు రూ.396 కోట్లు వసూలు చేసింది. ఈ విషయాన్ని తెలుపుతూ చిత్రబృందం తాజాగా ఓ పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ చిత్రంలో ఎన్టీఆర్ సరసన జాన్వీకపూర్ అలరించగా విలన్‌గా సైఫ్ అలీఖాన్ కనిపించిన సంగతి తెలిసిందే.

# బాబోయ్.. భాగ్యశ్రీ అందాలు

టాలీవుడ్ లో ఈ మధ్య కొత్త భామలు తెగ సందడి చేస్తున్నారు. ఇప్పటికే చాలా మంది హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చి ఓవర్ నైట్ లోనే స్టార్స్ గా మారిపోతున్నారు. అలాంటి వారిలో బాగ్యా శ్రీ ఒకరు. ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు కుర్రాళ్ళ క్రష్. మాస్ మహారాజా రవితేజ సరసన ఈ బ్యూటీ హీరోయిన్ గా చేసిన సంగతి తెలిసిందే. రవితేజ, భాగ్యశ్రీ బోర్సే జంటగా నటించిన మిస్టర్ బచ్చన్. డైరెక్టర్ హరీశ్ శంకర్ దర్శకత్వం వహించిన ఈ నిరాశపరిచింది. తొలి తోనే ఈ అమ్మడు అందరి మనసులు దోచేసింది. తన అందంతో ప్రేక్షకులకు ముఖ్యంగా కుర్రకారుకు పిచ్చెక్కించింది. రిలీజ్ కంటే ముందు విడుదల చేసిన పోస్టర్స్, సాంగ్స్, టీజర్స్ లో ఈ బ్యూటీని చూసి ఫిదా అయ్యారు ఆడియన్స్. ఉత్తరాదికి చెందిన భాగ్యశ్రీకి ఇండస్ట్రీలో పెద్దగా అనుభవం లేదు. ఇటీవల వచ్చిన హిందీ 'చందు ఛాంపియన్'లో హీరోయిన్ గా నటించిందీ అందాల తార.అంతకు ముందు యారియాన్ 2లో నటించింది ఈ వయ్యారి. తెలుగులో మిస్టర్ బచ్చన్ తో ప్రేక్షకులను పలకరించిందీ ముద్దుగుమ్మ. ఈ తర్వాత ఈ భామకు వరుసగా ఆఫర్స్ వస్తున్నాయని టాక్ వినిపిస్తుంది. కాగా సోషల్ మీడియాలో సెగలు రేపుతోంది భాగ్యశ్రీ.



# అలాంటి వీడియోస్ షేర్ చేయ్యొద్దన్నారు

### హీరోయిన్ రితికా సింగ్ కామెంట్స్

విక్టరీ వెంకటేశ్ నటించిన గురు తో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది హీరోయిన్ రితికా సింగ్. ఈ మూవీ తర్వాత అంతగా ఆఫర్స్ రాలేదు.. కానీ ఇప్పుడు తెలుగుతోపాటు తమిళం, మలయాళం చిత్రాల్లో నటిస్తూ తనకంటూ ఓ గుర్తింపు సంపాదించుకుంటుంది. సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన వెట్టైయాన్ చిత్రంలో కీలకపాత్ర పోషించింది. తాజాగా ఈ మూవీ ప్రమోషన్లలో పాల్గొన్న రితికా సింగ్ తన కెరీర్, మార్షన్ ఆర్ట్స్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. మార్షన్ ఆర్ట్స్ వల్ల మానసికంగా బలం చేకూరుతుందని అన్నారు. వాటిని చూసిన కొందరు వ్యక్తులు.. బాక్సింగ్, కరాటే వీడీయోస్ షేర్ చేయొద్దు.. నెటిజన్స్ నిన్ను చూసి భయపడుతున్నారని చెప్పారు. కేవలం ఫైట్ వీడియోస్ మాత్రమే కాదు.. శారీ ఫోటోషూట్స్, డాన్స్ వీడియోస్ కూడా షేర్ చేశాను. నేను ఏదైనా చేయగలను అని ఇంకెలా చెప్పాలి. ఎవరో ఏదో అన్నారని ఫైట్ వీడియోస్ షేర్ చేయడం మానలేదు. ట్రైనింగ్ ఆపలేదు. ఇంత స్ట్రాంగ్ గా ఉండడం మంచిది కాదని అంటారు. కానీ అమ్మాయిలు తమను తాము రక్షించుకోవడానికి సిద్ధంగా ఉండాలి. మన మాటను బయటకు చెప్పే ధైర్యం కావాలి. మన వాయిస్ మన ఆయుధం అంటూ చెప్పుకొచ్చింది.



# టీ20 ప్రపంచకప్ మీదే
# టీమిండియా సివంగుల గురి

## నేడు న్యూజిలాండ్‌తో టీమిండియా మొదటి మ్యాచ్

ఐసీసీ మహిళల టీ20 ప్రపంచ కప్ 2024 ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్‌లో టీమిండియా నేడు న్యూజిలాండ్‌తో మొదటి మ్యాచ్ ఆడనుంది. భారత కాలమానం ప్రకారం ఈ మ్యాచ్ రాత్రి 7.30 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ మ్యాచ్ దుబాయ్‌లో జరుగనుంది. ఈ టోర్నీలో భారత్ గ్రూప్-ఎలో ఉండగా భారత్‌తో పాటు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, పాకిస్థాన్ , శ్రీలంక ఉన్నాయి. భారత్ అక్టోబర్ 6న పాకిస్థాన్‌తో తలపడనుండగా.. 9న శ్రీలంకతో తలపడనుంది. అక్టోబర్ 13న ఆస్ట్రేలియాతో భారత్ చివరి గ్రూప్ మ్యాచ్ ఆడనుంది. గ్రూప్-ఎలో జట్ల గురించి టీమిండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ తన అభిప్రాయాన్ని వెల్లడించాడు. స్టార్ స్పోర్ట్స్‌లో హర్భజన్ సింగ్ మాట్లాడుతూ.. ఆస్ట్రేలియాతో భారత్ చాలా జాగ్రత్తగా ఉండాలని అన్నారు. మ్యాచ్‌లు దుబాయ్‌లో జరుగనున్నప్పటికీ.. ఆస్ట్రేలియా బలమైన జట్టు, ఎక్కడైనా ఓడించడం కష్టం. తాజాగా భారత్‌తో సిరీస్ గెలిచిన తర్వాత శ్రీలంక కూడా పెద్ద సవాల్‌గా మారనుంది. ఈ గ్రూప్‌లో న్యూజిలాండ్, పాకిస్థాన్, శ్రీలంక వంటి పటిష్టమైన జట్లు ఉన్నప్పటికీ.. భారత్‌కు ఆస్ట్రేలియా అతిపెద్ద పరీక్ష అని హర్భజన్ అభిప్రాయపడ్డాడు.భారత మహిళల జట్టు ప్రపంచకప్‌ను గెలుచుకునే అవకాశాల గురించి మాట్లాడిన హర్భజన్ సింగ్.. 'ఈ టోర్నీని గెలవగల జట్లలో భారతదేశం ఉందని చెప్పాడు. హర్మన్‌ప్రీత్ కౌర్, స్మృతి మంధాన, అద్భుతమైన స్పిన్నర్ దీప్తి శర్మ వంటి అనుభవజ్ఞులైన క్రీడాకారిణులు ఉన్న ఈ జట్టు ఈ టోర్నీని గెలవగలదు. వారు గొప్పగా క్రికెట్ ఆడుతున్నారు. ఇదే జోరును కొనసాగిస్తే టోర్నీని గెలవవచ్చు. భారత మహిళల జట్టు మైదానంలో ఉంటూ బేసిక్స్‌పై దృష్టి పెట్టాలి' అని హర్భజన్ సూచించాడు. మనసు పెట్టి ఆడాలని, అనవసర ఒత్తిడికి గురికావద్దని చెప్పాడు.



## గప్టిల్ 11 బంతుల్లో 62 పరుగులు

లెజెండ్స్ లీగ్ క్రికెట్ 2024లో భాగంగా కోణార్క్ సూర్యాస్ ఒడిశాతో జరిగిన మ్యాచ్‌లో సథరన్ సూపర్ స్టార్స్ ఆటగాడు మార్టిన్ గప్టిల్ మహోగ్రరూపం దాల్చాడు. ఈ మ్యాచ్‌లో గప్టిల్.. 54 బంతుల్లో 9 ఫోర్లు, 11 సిక్సర్ల సాయంతో 131 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఫలితంగా సథరన్ సూపర్ స్టార్స్ కోణార్క్ సూర్యాస్ ఒడిశాపై 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన కోణార్క్ సూర్యాస్ ఒడిశా నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 192 పరుగులు చేసింది. రిచర్డ్ లెవి 21 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో 63 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలువగా.. యూసఫ్ పఠాన్ 22 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో 33 పరుగులు చేశాడు. అనంతరం 193 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన సథరన్ సూపర్ స్టార్స్ కేవలం 16 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి విజయతీరాలకు చేరింది. మార్టిన్ గప్టిల్ ఒంటిచేత్తో సూపర్ స్టార్స్‌ను గెలిపించాడు. శ్రీవట్స్ గోస్వామి 18, మసకద్జ 20, పవన్ నేగి 14 పరుగులు చేశారు. నవిన్ స్టీవర్ట్ వేసిన ఇన్నింగ్స్ ఆరో ఓవర్‌లో మార్టిన్ గప్టిల్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. ఈ ఓవర్‌లో గప్టిల్ ఐదు సిక్సర్లు, బౌండరీ సహా 34 పరుగులు పిండుకున్నాడు. ఇదే మ్యాచ్‌లో నవిన్ స్టీవర్ట్ వేసిన మరో ఓవర్‌లోనూ గప్టిల్ రెచ్చిపోయాడు. ఇన్నింగ్స్ 15వ ఓవర్‌లో గప్టిల్ 29 పరుగులు (నాలుగు సిక్సర్లు, బౌండరీ) సాధించాడు. మొత్తంగా ఈ మ్యాచ్‌లో నవిన్ వేసిన రెండు ఓవర్లలో గప్టిల్ 11 బంతులు ఎదుర్కొని 62 పరుగులు రాబట్టాడు. ణిపాల్ టైగర్స్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ గప్టిల్ చెలరేగిపోయాడు. డేనియల్ క్రిస్టియన్ వేసిన ఓ ఓవర్‌లో 30 పరుగులు పిండుకున్నాడు. ఇందులో నాలుగు సిక్సర్లు, ఓ బౌండరీ ఉన్నాయి. ఈ మ్యాచ్ మొత్తంలో 29 బంతులు ఎదుర్కొన్న గప్టిల్ 8 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో 68 పరుగులు చేశారు.




## పాండ్యాకు 18 కోట్లా.. అందుకు అతడు అర్హుడేనా?

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్ వేలానికి ఇంకో నెలపైనే ఉంది. ఆలోపే అట్టిపెట్టుకునే ఆటగాళ్ల జాబితా ఇవ్వాలని ఫ్రాంచైజీలకు ఆదేశాలు వచ్చేశాయి. అందుకు అక్టోబర్ 31 వరకు గడువు. ఇంకేముంది.. రిటెన్షన్‌పై జోరుగా చర్చ నడుస్తోంది. ఫలానా జట్టు ఆ ఐదుగురిని అట్టిపెట్టుకుంటుందనే వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ముంబై ఇండియన్స్ టాప్ ఆటగాళ్లను రిటైన్ చేసుకోనుందని.. వాళ్లలో కెప్టెన్ హార్దిక్ పాండ్యా ఒకడని కథనాలు వస్తున్నాయి. అయితే.. ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ టామ్ మూడీ మాత్రం పాండ్యాను రూ. 18 కోట్లకు కొనసాగించడంపై అభ్యంతరం వ్యక్తం చేశాడు. '17వ సీజన్‌లో ముంబై ఇండియన్స్ కెప్టెన్సీ మార్పు.. ఆ తర్వాత జరిగిన పరిణామాలను రోహిత్ ఒక భ్రమ అనుకోవాలి. ఇక ముంబై అట్టిపెట్టుకునే ఆటగాళ్ల విషయానికొస్తే.. పేసర్ బుమ్రా, చిచ్చరపిడుగు సూర్యకుమార్ యాదవ్‌లను రూ.18 కోట్లకు రీటైన్ చేసుకోవాలి. హార్దిక్ పాండ్యాకు రూ.14 కోట్లు చాలు. అతడి ప్రదర్శన, ఫిట్‌నెస్ చూస్తే.. అంతకన్నా తక్కువ మొత్తానికే కొనసాగించొచ్చు. ఏ రకంగా చూసినా హార్దిక్ రూ. 18 కోట్లకు అర్హుడు కాదు. నిజానికి అన్ని కోట్లు పలికే ఆటగాడు మ్యాచ్ విన్నర్ అయి ఉండాలి. కానీ, పాండ్యా గత సీజన్‌లో బ్యాటింగ్ చేయడంలో ఇబ్బంది పడ్డాడు. కెప్టెన్‌గానూ పెద్దగా ఆకట్టుకోలేదు. ఇక ముంబై రిటైన్ చేసుకొనేవాళ్లలో యువ కెరటం తిలక్ వర్మ కచ్చితంగా ఉంటాడు' అని మూడీ ఈఎస్‌పీఎన్ క్రిక్ఇన్ఫోతో వెల్లడించాడు.



## ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్
### అగ్రస్థానంలోకి జస్ప్రీత్ బుమ్రా


ఐసీసీ విడుదల చేసిన టెస్ట్ ర్యాంకింగ్స్‌లో భారత ఆటగాళ్లు అదరగొట్టారు. టీమ్ఇండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా మరోసారి టెస్టుల్లో మొదటి స్థానానికి చేరుకున్నారు.కాగా..బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో బుమ్రా 11 వికెట్లు తీసి సత్తా చాటిన సంగతి తెలిసిందే.ఈ క్రమంలో స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌ను వెనక్కి నెట్టి మొదటి స్థానంలో నిలిచాడు. ప్రస్తుతం బుమ్రా ఖాతాలో 870 రేటింగ్ పాయింట్స్ ఉండగా..అశ్విన్ ఖాతాలో 869 రేటింగ్ పాయింట్స్ ఉన్నాయి.ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ జోష్ హేజల్ వుడ్ మూడో స్థానంలో,పాట్ కమిన్స్,రబాడ వరుసగా నాలుగు,ఐదు స్థానాల్లో ఉన్నారు. ఇక భారత ఆల్రౌండర్ రవీంద్ర జడేజా ఆరో స్థానంలో కొనసాగుతున్నాడు.అయితే బౌలింగ్ విభాగంలో మొదటి ఆరు స్థానాల్లో ముగ్గురు మన టీమిండియా బౌలర్లే ఉండటం విశేషం. ఇక బ్యాటింగ్ విషయానికి వస్తే..రెండో టెస్టులో హాఫ్ సెంచరీలతో రాణించిన ఓపెనర్ యశస్వి జైస్వాల్ తాజా ర్యాంకింగ్స్ లో కెరీర్ బెస్ట్ ర్యాంక్ అందుకున్నాడు.ప్రస్తుతం అతడు రెండు స్థానాలు మెరుగుపర్చుకొని మూడో స్థానంలో నిలిచాడు. విరాట్ కోహ్లీ 12వ స్థానం నుంచి ఆరో స్థానానికి చేరుకున్నాడు.వికెట్ కీపర్ రిషబ్ పంత్ మూడు స్థానాలు కోల్పోయి 9వ స్థానంలో ఉండగా..రోహిత్ శర్మ15.. శుభమాన్ గిల్ 16వ స్థానంలో నిలిచారు.ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ టాప్ లో ఉండగా, కేన్ విలియమ్సన్ రెండో స్థానంలో ఉన్నాడు.




## రోహిత్‌కే వరల్డ్ కప్ కెప్టెన్సీ..
### అభిమానుల డిమాండ్

కరీబియన్ గడ్డపై టీ20 వరల్డ్ కప్ ట్రోఫీ అందుకున్న మరుక్షణమే పొట్టి క్రికెట్‌కు వీడ్కోలు పలికి రోహిత్ శర్మ అందర్నీ ఆశ్చర్యపరిచాడు. కెప్టెన్‌గా దేశానికి తొలి ఐసీసీ ట్రోఫీ అందించిన హిట్‌మ్యాన్ ప్రస్తుతం టెస్టు చాంపియన్‌షిప్ (2024-05) ఫైనల్ లక్ష్యంగా జట్టును నడిపిస్తున్నాడు. అయితే.. మరో రెండు మూడు ఏండ్లలో టెస్టులు, వన్డేలకు కూడా రోహిత్ అల్విదా పలికే అవకాశముంది. ఈ నేపథ్యంలో భారత సారథి వచ్చే వన్డే వరల్డ్ కప్ ఆడడంపై సందేహాలు నెలకొన్నాయి. కానీ, అభిమానులు మాత్రం 2027 వన్డే వరల్డ్ కప్‌లో అతడే టీమిండియా కెప్టెన్‌గా ఉండాలని డిమాండ్ చేస్తున్నారు. రెండు టెస్టుల సిరీస్‌లో బంగ్లాదేశ్‌ను క్లీన్‌స్వీప్ చేయడంలో కోచ్ గంభీర్‌తో కలిసి మాస్టర్ ప్లాన్ వేసిన రోహిత్ విజయవంతం అయ్యాడు. సిరీస్ ముగియడంతో రిలాక్స్ అవుతున్న హిట్‌మ్యాన్ తాజాగా ముంబైలో ఓ ఈవెంట్‌కు వెళ్లాడు. అక్కడ ఉన్నవాళ్లంతా అతడిని వచ్చే వరల్డ్ కప్ వరకూ సారథిగా ఉండాల్సిందిగా కోరారు. 'దేశంలోని అభిమానులందరి తరఫున నా విన్నపం ఒక్కటే.. రోహిత్ శర్మ మరో వరల్డ్ కప్ వరకూ కెప్టెన్‌గా ఉండాలి. మీరు ఇంకో వరల్డ్ కప్‌లో కెప్టెన్‌గా టీమిండియాను నడిపించాలని దేశమంతా కోరుకుంటోంది' అని రోహిత్‌తో ఓ ఫ్యాన్ అన్నాడు. మిగతావాళ్లంతా సదరు అభిమాని అభిప్రాయంతో ఏకీభవిస్తూ 'రోహిత్.. రోహిత్' అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ప్రస్తుతం ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్‌ను ఐదుసార్లు చాంపియన్‌గా నిలిపిన రోహిత్ కల బార్బడోస్‌లో నిజమైంది. 17 ఏండ్ల నిరీక్షణకు తెరదించుతూ భారత జట్టుకు రెండో టీ20 వరల్డ్ కప్ అందించాడు. రోహిత్ సారథ్యంలో టీమిండియా నాలుగు ఐసీసీ టోర్నీలు ఆడింది. నిరుడు డబ్ల్యూటీసీ ఫైనల్, వన్డే వరల్డ్ కప్ ఫైనల్‌లో ఆస్ట్రేలియా చేతిలో ఓడిన భారత్ రెండు ఐసీసీ ట్రోఫీలు చేజార్చుకుంది.

## చైనా ఓపెన్ విజేతగా కార్లోస్ అల్కరాస్



చైనా ఓపెన్ ఏటీపీ 500 టోర్నీ పురుషుల సింగిల్స్ ఛాంపియన్‌గా స్పెయిన్ స్టార్ ప్లేయర్ కార్లోస్ అల్కరాస్ నిలిచాడు. ఈరోజు బీజింగ్ వేదికగా జరిగిన సింగిల్స్ ఫైనల్స్‌లో ప్రపంచ నంబర్ వన్, ఇటలీకి చెందిన జనిక్ సిన్నర్‌పై 6-7(6),6-4,7-6(3) తేడాతో విజయం సాధించాడు. దాదాపు మూడు గంటల ఇరవై ఒకటి నిమిషాల పాటు జరిగిన తుది పోరులో ఇద్దరు ఆటగాళ్లు నువ్వా నేను అన్నట్లు తలపడ్డారు.తొలి సెట్‌ను సిన్నర్ 7-6తో గెలుచుకోగా, రెండో సెట్‌ను 6-4తో అర్కారాస్ గెలుచుకున్నాడు.ఇక నిర్ణయాత్మక మూడో సెట్‌లో ఇద్దరూ హొరాహోరీగా తలపడ్డారు. చివరికి టై బ్రేకర్‌లో అల్కరాజ్ 7-6తో మూడో సెట్‌ను సొంతం చేసుకున్నాడు. దీంతో తన కెరీర్లో తొలిసారి చైనా ఓపెన్ టైటిల్‌ను గెలుచుకున్నాడు.కాగా ఇటీవల పారిస్ వేదికగా జరిగిన ఒలింపిక్స్ క్రీడలలో కార్లోస్ అల్కరాస్ వెండి పతకం సాధించిన విషయం తెలిసిందే.



## ఇరానీ కప్‌లో సర్ఫరాజ్ డబుల్ సెంచరీ

**లక్నో:** రంజీ చాంపియన్ ముంబై, రెస్టాఫ్ ఇండియా జట్ల మధ్య లక్నో వేదికగా జరుగుతున్న ఇరానీ కప్‌లో యువ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ ద్విశతకం (276 బంతుల్లో 221 నాటౌట్, 25 ఫోర్లు, 4 సిక్సర్లు)తో మెరిశాడు. 237/4 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో రెండో రోజు ఆరంభించిన ముంబై.. సర్ఫరాజ్ దూకుడుతో భారీ స్కోరు సాధించింది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఆ జట్టు 9 వికెట్ల నష్టానికి 536 పరుగుల భారీ స్కోరు చేసింది. కెప్టెన్ అజింక్యా రహానే (97) తృటిలో శతకం కోల్పోగా తనుష్ కొటియాన్ (64), శార్దూల్ ఠాకూర్ (36) రాణించారు.

Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. RNI NO: TELTEL/2023/87657